నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | అక్టోబర్17, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ కొరటికల్ గ్రామశాఖ అధ్యక్షునిగా లింగస్వామి



నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని కొరటికల్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా దండు లింగస్వామిని సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పోలగోని సత్యం, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సైదులు, మందుల అంజయ్య, బొల్లం శ్రీను, అయిత రాజు పెద్దలు, బొల్లం యాదగిరి, అయితగోని నగేష్, అద్దంకి యాదయ్య, దండు నరసింహ, నాగేందర్, బొల్లం వెంకన్న, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జా కాకుండా చూడాలి

ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి
సదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణంలో నిర్వహిస్తున్న రోడ్డు విస్తరణ పనులను నాణ్యతగా చేయడంతో పాటు రోడ్డు మార్కింగ్ 50 ఫీట్లు నిర్ధారించి రోడ్డు కబ్జాకు కూడా కాకుండా చూడాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆర్ అండ్ బీ అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వడ్ల కొనుగోలు కోసం మార్కెటింగ్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల కోడ్ నిబంధన అమలులో ఉండడంతో సర్వసభ్య సమావేశం సదాసీదాగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరిగౌడ్, తహసీల్దార్ పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండెగోని యాదగిరిగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ రైతు బంధు, రైతు రుణమాఫీ విడుదల చేయాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం



నవతెలంగాణ-మర్రిగూడ

పెండింగ్‌లో ఉన్న రైతుబంధు, రైతు రుణమాఫీ నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండా శ్రీశైలం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం మర్రిగూడ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో కుప్పం యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన నాంపల్లి, మర్రిగూడ మండలాల రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. గృహలక్ష్మి, దళిత బంధు, బీసీ బందు వంటి సంక్షేమ పథకాలు నిరుపేదలను గుర్తించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కానీ దీనికి భిన్నంగా సంపన్నులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలకు గ్రామ సభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నల్లగొండ జిల్లా కార్యదర్శి వాష్పాక ముత్తి లింగం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ఉప్పునూతల వెంకటయ్య, నీలకంఠం రాములు, చెల్లం ముత్యాలు, గిరి వెంకటయ్య, తదితరులు, పాల్గొన్నారు.

70 వేల మెజారిటీతో వీరేశం గెలవడం ఖాయం

- భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్‌లో 70 వేల మెజారిటీతో వేముల వీరేశం గెలవడం ఖాయమని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక హోటల్ వివేరలో సోమవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పిట్టకథలు చెప్పడంలో దిట్ట..అమలు కానీ హామీలు మ్యానిపేస్టులో చేర్చారన్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు కాంగ్రెస్ అమలు చేసి తీరుతుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి పాలు కావడం ఖాయమని తెలుసుకొని కేసీఆర్, కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు. 5లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నది కేసీఆర్ కుటుంబం అన్నారు. ప్రగతి భవనం ఖాళీ చేసే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. వేముల వీరేశం, గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సుమారు 500 వందల మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

భారీగా కాంగ్రెస్‌లో చేరిక

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో నకిరేకల్ కౌన్సిలర్లు, 08వ వార్డు పన్నాల పావని శ్రీనివాస్ రెడ్డి, 09వ వార్డు చెవుగోని రజిత - శ్రీనివాస్, 15వ వార్డు యాసారపు లక్ష్మి - వెంకన్న, 05వ వార్డు యువనాయకులు వంటేపాక శ్రీకాంత్, వల్లభాపురం సర్పంచ్, ఓగోడ్ ఎంపీటీసీ, పీఏసీఎస్ చైర్మెన్, మాజీ సర్పంచులు తదితరులు చేరారు. చిట్యాల నుండి మాజీ ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, తాళ్లవెల్లంల సర్పంచ్ ఎంపీపీ, వెంబాయి సర్పంచ్, పేరేపల్లి సర్పంచ్, ఉద్యమ నాయకులు, మాజీ సర్పంచులు, దేవాలయ కమిటీ చైర్మెన్ వార్డు మెంబర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు చేరారు. నార్కట్‌పల్లి నుండి మాండ్ర సర్పంచ్ దొండ సౌమ్య రమేష్, ఎం.యెడవల్లి సర్పంచ్ నరేందర్‌రెడ్డి, పాశం గోపాల్‌రెడ్డి(ఎన్ఆర్ఐ), చిన్నతుమ్మలగూడెం సర్పంచ్ దాసరి రాజు , వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, నాయకులు చేరారు.. కట్టంగూర్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు మాద యాదగిరి , అయిటిపాముల సర్పంచ్ , బొల్లెపల్లి సర్పంచ్, ఈదులూర్ సర్పంచ్, మునుకుంట్ల సర్పంచ్, ముత్యాలమ్మగూడెం సర్పంచ్, ఇస్మాయిల్ పల్లి సర్పంచ్, చెర్వుఅన్నారం యంపిటిసి మాజీ సర్పంచులు, మాజీ యంపిటిసిలు, వార్డు మెంబర్లు చేరారు. కేతపల్లి మండలం నుండి మాజీ యం.పి.పి, కొర్లపహాడ్ యంపిటిసి, కాసానగోడు యంపిటిసి, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, తదితరులు చేరారు రామన్నపేట మండలం నుండి రామన్నపేట పట్టణ సర్పంచ్, శిరీష పృధ్వి రాజ్ దుబ్బాక యంపిటిసి, సింగల్ విండో డైరెక్టర్, వివిధ గ్రామాల వార్డుల మెంబర్లు,నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్య, సర్పంచు మాదాసు చంద్రశేఖర్,, ఎంపిటిసి కొంపల్లి సైదులు , దూదిమెట్ల సత్తయ్య సట్టు సత్తయ్య దూదిమెట్ల సత్తయ్య జేరిపోతుల భరత్ గౌడ్ అయిత రాజు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

'దేవరకొండ ఖిల్లాపై గులాబీ జెండా ఎగరడం ఖాయం'



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ ఖిల్లాపై మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, ట్రైకర్ చైర్మెన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో డిండి మండల జల్ తండాకు చెందిన రమావత్ లక్ష్మీపతి రాథోడ్‌తోపాటు వివిధ గ్రామాల నుంచి 500మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రత్యేకంగా తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతవత్ బిల్యా నాయక్, ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, జెడ్పీటీసీ కేతవత్ బాలు, పీఏసీఎస్ చైర్మెన్ మాధవరం శ్రీనివాస్‌రావు, తుం నాగార్జున్ రెడ్డి, రాజినేని వెంకటేశ్వర్ టీవీఎస్ రెడ్డి, ముత్యాల సర్వయ్య సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు దొండేటి మల్లా రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం షురూ

- నకిరేకల్ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే, నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నకిరేకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. నకిరేకల్ పట్టణంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చిరుమర్తి నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపిస్తున్నాడని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి నిర్విరామంగా కొనసాగాలంటే చిరుమర్తిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, బొప్పని స్వర్ణలత, తరాల బలరాం, పీఏసీఎస్ చైర్మెన్ పల్ రెడ్డి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, నాయకులు సోమయాదగిరి, పెండెం సదానందం, గొర్ల వీరయ్య, దైద పరమేశం, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అసెంబ్లీకి పంపండి

- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటి చేస్తున్నా
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్ పార్టీకి దూరం ఐన పిల్లి రామరాజు యాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తుపై నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి అని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలో పిల్లి రామరాజు యాదవ్ తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2017 లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుంచి పార్టీ ఏ పిలుపునిచ్చిన అందుకొని కర్తవ్యాన్ని నిర్వర్తించానని తెలిపారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరుల వేధింపులు బరించలేక వారి నుండి దూరమై ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవడానికి సంవత్సర కాలంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు దగ్గర అయ్యానని పేర్కొన్నారు. ప్రజలు తన సేవను, మంచితనాన్ని చూసి ఎమ్మెల్యేగా పోటి చేయాలని నిర్ణయించినారన్నారు. ప్రజాశీస్సులతో నేడు నేను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సింహం గుర్తు పై పోటి చేయబోతున్నట్లు ప్రకటించారు. వాళ్లకు వంధల కోట్లు ఉండవచ్చు,కాని నాకు ప్రజాశీస్సులు ఉన్నవి, ప్రజలు మార్పు కోరుకుంటున్నరు,వారి ఆశీస్సులతో నల్లగొండ నియోజకవర్గంలో మార్పు తథ్యమన్న సంగతి గుర్తురెగాలన్నారు. ప్రజాసేవకే అంకితం అవ్వడానికి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ప్రకటించారు.

నిబంధనల మేరకు ఎన్నికల ప్రచార సామగ్రి ముద్రణ చేపట్టాలి

- నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు
- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచార సామాగ్రి ముద్రణను నిబంధనల ప్రకారం నల్గొండ జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిర్వహించాలని, అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించినప్పుడు లేదా ప్రచురించినప్పుడు తప్పనిసరిగా ప్రింటర్, ప్రచురణ కర్త పేర్లు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్లు ప్రింట్ లైన్ యందు స్పష్టంగా సూచించాలని, ముద్రించబడిన ప్రతులను (ప్రింటడ్ మెటీరియల్ కాపీలను) 3 అదనపు ప్రింట్ లతో పాటు ప్రింట్ చేసిన మూడు రోజుల్లోపు ప్రచరణ కర్త నుండి పొందిన డిక్లరేషన్ తో సహా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం నందు ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 127(ఏ) ప్రకారం పంపాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ లు ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, మొదలైన వాటి ముద్రణ చేపట్టే ముందు నిర్దేశించిన ప్రోఫార్మా లో సెక్షన్ 127 ఏ (2) ప్రకారం ప్రచురణకర్త నుంచి డిక్లరేషన్ పొందాలని, డిక్లరేషన్ పై ప్రచురణకర్త సంతకం, సూచించిన ఇద్దరు వ్యక్తులచే ధ్రువీకరించబడాలని, దీనిని జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయానికి,రిటర్నింగ్ అధికారికి పంపే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ యజమాని ధ్రువీకరించాలని తెలిపారు. ప్రింటర్ మెటీరియల్ డిక్లరేషన్‌తో పాటు సూచించిన ప్రోఫార్మాలో ముద్రించిన డాక్యుమెంట్ కాపీల సంఖ్య సదరు ప్రింటింగ్ పనికి వసూలు చేసిన ధరకు సంబంధించిన సమాచారాన్ని కూడా ప్రింటర్లు మూడు రోజుల్లోపు అందించాలని, ఆ ప్రతి ముద్రించిన మూడు రోజుల్లోపు ముద్రించిన ఎన్నికల కరపత్రాలు పోస్టర్లు మొదలైన వాటికి సంబంధించిన సమాచారాన్ని ప్రింటర్ ఒకేసారి కాకుండా విడిగా అందించాలని, ఈ ఆదేశాలు ఉల్లంగిస్తే చట్ట ప్రకారం ప్రింటింగ్ ప్రెస్ లైసెన్స్ రద్దు చేయడంతో సహా ప్రింటింగ్ ప్రెస్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ముద్రించిన కరపత్రాలు, పోస్టర్లు ఇతర ప్రచార సామాగ్రిని నిర్దేశించిన సంఖ్యకు మించి జీరాక్సులు తీయడం, పలు పత్రాలుగా సంఖ్య పెంచి పంపిణీకి వినియోగించినచో, ఎన్నికల నియమావళి ఉల్లంఘించినట్లుగా భావించి ఆరు నెలలు జైలు శిక్ష, రెండు వేలు జరిమానా లేదా రెండు శిక్షలు కూడా అమలు చేయబడుతాయని తెలిపారు. ఇప్పటికే రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు, ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు అవగాహన కలిగించాలన్నారు.

సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ఏఎస్ఓల పర్యటన

కేంద్ర సెక్రటేరియట్ సర్వీస్ 2022 బ్యాచ్ సహాయ సెక్షన్ అధికారులు ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఫౌండేషన్ కోర్స్ శిక్షణలో భాగంగా జిల్లాలో ఈ నెల 16 నుండి 20 వరకు 5 రోజులు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్‌లో పని చేస్తున్న 25 మంది సహాయ సెక్షన్ అధికారులు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో అక్టోబర్ 3 నుండి డిసెంబర్ 1 వరకు ఫౌండేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాకు వచ్చిన వారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కర్ణన్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ నుండి 2014 జూన్ 2 న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు జరిగిందని, జిల్లా నైసర్గిక స్వరూపం, విస్తీర్ణం, జిల్లాలో పండించే పంటలు జిల్లాలోని ప్రతి గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఈ బృందం లో 25 మంది సభ్యులు 5 గురు చొప్పున 5 గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో సాంఘిక, ఆర్థిక పరిస్థితులు, గ్రామాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న భూమి లేని పేదలు, కూలీలు ఎదురు కొంటున్న పరిస్థితులు, సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జీవన స్థితిగతులలో మార్పులు వారు అధ్యయనం చేస్తారని తెలిపారు. ఈ బృందం నల్లగొండ మండలం, అనేపర్తి, మిర్యాలగూడ మండలం శ్రీనివాస నగర్, దామరచర్ల మండలం వాడపల్లి, చిట్యాల మండలం ఉరుమడ్ల, మునుగోడ్ మండలం పలి వెల గ్రామాల్లో 5 రోజులు శిక్షణాలో భాగంగా పర్యటిస్తారని కలెక్టర్ తెలిపారు. వీరితో పాటు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రాంతీయ శిక్షణా కేంద్రం మేనేజర్ పీ.వెంకటేశ్వర్లు ఉన్నారు.



'కిరాయి కార్పెంటర్ షాపులకు 4వ కేటగిరి విద్యుత్ సబ్సిడీ ఇవ్వాలి'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

కార్పెంటర్ షాపులకి నాలుగవ కేటగిరి కింద వర్తిస్తున్న విద్యుత్ సబ్సిడీ కిరాయి షాపులకు కూడా వర్తింపచేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చినపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఈ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1994 నంద్యాల నరసింహారెడ్డి ఎమ్మెల్యే ఉన్న కాలంలో కమ్మరి, వడ్రంగి, గోల్డ్ స్మిత్ తదితర షాపులకు నాలుగవ కేటగిరీ కింద విద్యుత్ సబ్సిడీ ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని అంగీకరింప చేసినట్టు తెలిపారు. నాటినుండి ఈ పథకం అమలవుతుందన్నారు. ఎక్కువమంది కార్పెంటర్లు సొంత షాపులు లేకుండా కిరాయి షాపులు నడుపుకుంటున్నారని వారికి విద్యుత్ సబ్సిడీ అమలు కాకపోవడంతో పూర్తి కరెంటు బిల్లు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే సొంత షాపులకు ఇస్తున్న సబ్సిడీ మాదిరిగానే లీజు అగ్రిమెంట్ పేపర్ తీసుకొని కిరాయి షాపులకు కూడా సబ్సిడీ వర్తింప చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నలగొండ పట్టణ అధ్యక్షులు సలివోజు సైదాచారి, కార్యదర్శి దాసోజు ప్రభు చారి, కోశాధికారి కే సురేష్, ఉపాధ్యక్షులు గడగోజు సైదాచారి, సహాయ కార్యదర్శి గుంటోజు సోమయాచారి, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

రౌడీ కార్యకలాపాలకు పాల్పడుతున్న 12 మందిపై కేసులు నమోదు
ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొల్పుటకు పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా పని చేస్తుందని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి వారైనా ఉపేక్షించబోమని, వారి పట్ల కఠినంగ వ్యవహరిస్తామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అపూర్వరావు హెచ్చరించారు. ఆదివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇరు వర్గాల మధ్య దాడికి సంబంధించిన వివరాలను సోమవారం వెల్లడించారు. ఆదివారం రాత్రి 8.00 గంటల సమయంలో నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు వర్గాలు పరస్పరం ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నట్టు తెలిపారు. ఈ సంఘటనల పై రెండు వర్గాలకు సంబంధించిన 12 మంది నిందితులపై హత్యాయత్నం, అక్రమ సమావేశం, ఆయుదాల చట్టం క్రింద కఠినమైన సెక్షన్‌లతో కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విగాదం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.

ప్రవళికది ప్రభుత్వ హత్యే

మా స్కీములను కాపీ కొట్టిన కేసీఆర్
ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యార్థిని ప్రవళికది ప్రభుత్వ హత్యేనని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని 19 వ వార్డు శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్యపై మంత్రి కేటీఆర్ దుర్మార్గంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆ విద్యార్థిని ఎలాంటి పరీక్షలకు హాజరు కాలేదని, ప్రేమ వ్యవహారంతో ఆత్మహత్య చేసుకుందని చెప్పడం తల్లిదండ్రులను, ప్రజలను మరింత బాధకు గురి చేసిందన్నారు. ప్రవళిక వివిధ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని సోమవారం వివిధ పత్రికలలో ప్రచురించారని తెలిపారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారంటీ స్కీములను కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని ఎంపీ పేర్కొన్నారు. నల్లగొండ నుంచి ప్రజలు మరోసారి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కౌన్సిలర్లు గడిగా హిమబిందు శ్రీనివాస్, ఏర్పుల రవి, బొజ్జ శంకర్, బుర్రి రజిత యాదయ్య, సమద్,పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చిరుమర్తి లింగయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్‌దాస్‌గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. దేశంలోనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న నేత కేసీఆర్ అని పేర్కొన్నారు.

మూడోసారి కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలి

- వచ్చే ఐదేండ్లలో రాష్ట్రంలో మరింత అభివృద్ధి
- బీపీఎల్ కుటుంబాలకు 5 లక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడా లేదు
- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ప్రజలు ఆశీర్వదించాలని శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కోరారు. సోమవారం నల్లగొండ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసిన కేసీఆర్ మరో ఐదెళ్లల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. బీపీఎల్ కుటుంబాలకు ఐదులక్షల ఇన్సూరెన్స్ దేశంలో ఎక్కడా లేదని గుర్తు చేశారు. రైతు బీమాకు సమానంగా కేసీఆర్ బీమా అందించడం సంతోషకరమన్నారు. రైతులపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనంగా మరోసారి రైతుబంధు మొత్తాన్ని పెంచారన్నారు. వచ్చే ఐదేళ్లల్లో రైతుబంధు మొత్తాన్ని ఎకరాకు 16వేలు చేయబోతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినా చేయకపోయినా దాన్ని లెక్కచేయకుండా రైతు సంక్షేమమే ధ్యేయంగా పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్న ప్రభుత్వం ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనన్నారు. మహిళా సంక్షేమం కోసం మహాలక్ష్మీ, గ్యాస్ సబ్సిడీ, పెన్షనర్లకు, కుల వృత్తులకు పెన్షన్ మార్చి నెల నుంచి 3016 సంవత్సరానికి 500లు పెంచుతూ ఐదేళ్లల్లో 5వేల రూపాయలు, వికలాంగులకు 6వేల వరకు పెంచడం దేశానికే మార్గదర్శకంగా ఉందన్నారు. అగ్రవర్ణాల్లోని పేద పిల్లలకు కూడా రెసిడెన్షియస్ స్కూళ్లు పెట్టాలనుకోవడం మంచి నిర్ణయం అన్నారు. అసైన్డ్ ల్యాండ్ పట్టాదారులకు సంపూర్ణమైన హక్కులు కల్పించాలని ఆలోచనతో ఉన్నారని చెప్పారు. మైనార్టీల సంక్షేమాన్ని భవిష్యత్తులో ముందుకు తీసుకెళ్లాలనే యోచనతో ముఖ్యమంత్రి ముందుకెళ్తున్నారని గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. రేవంత్‌రెడ్డి, ఇతర నాయకులు మాట్లాడే మాటలు గాలి మాటలని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొనిప్రజలు కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

- ఒక్కగ్రామం నుండే 91 కుటుంబాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది
- మాజీ మంత్రి జానారెడ్డి



నవతెలంగాణ -పెదవూర

పెద్దవూర మండలలో కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం మొదలైంది. సోమవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, సాగర్ కాంగ్రెస్ అభ్యర్థి జయవీర్‌రెడ్డి, మాజీ జెడ్‌పీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి సమక్షంలో మండలంలో భారీస్థాయిలో బీఆర్ఎస్ కార్యకర్తలు, సర్పంచులు కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు. వీరందరికి జానారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలోని చింతపల్లి, బసిరెడ్డిపల్లి సర్పంచులు సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, బసిరెడ్డిపల్లి సర్పంచ్ నరాల కొండయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొత్తలూరు గ్రామంలో సర్పంచ్ నులక శోభ రమణారెడ్డి, కొట్టె పరమేష్, ఆధ్వర్యంలో 91 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. మొత్తం మండలంలోని 15 గ్రామాల్లో 1000 మంది కార్యకర్తలు చేరారు. కొత్తలూరు గ్రామంలో 91 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. ఈసందర్భంగా జనారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేశారని, ప్రజలందరూ ఈ నిరంకుశ బీఆర్ఎస్ పాలనను అంతం చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికి మండలంలో1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని ఇంకా భారీగా చేరికలు ఉంటాయన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వెస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, రాష్ట్ర నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ జటావత్ జ్యోతికృష్ణ, మాజీ ఎంపీటీసీ కత్తి రమణమ్మ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు యాదగిరి, యుత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఎస్సి సెల్ అధ్యక్షులు దండుబిక్షం, జిల్లా నాయకులు కల్లూరీ వెంకటేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురళి కృష్ణ, కొట్టె పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

'సాహిత్యానికి కేంద్ర బిందువు నల్లగొండ'



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలుగు సాహిత్య చరిత్రలో అనేక సాహిత్య ఉద్యమాలకు నల్లగొండ కేంద్ర బిందువుగా నిలిచిందని ప్రముఖ సాహితీవేత్త అంపశయ్య నవీన్ అన్నారు. ఆదివారం నల్లగొండలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో బండారు శంకర్ రచించిన పిడికెడు మట్టి నవలను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. సృజన సాహితీ ఆధ్వర్యంలో డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నవీన్ మాట్లాడుతూ వాస్తవికత, కళాత్మక జీవిత చిత్రణ ఉన్న నవలలే సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయి అన్నారు. తొంభయవ దశకం తర్వాత దళితుల జీవితాలు సాహిత్యంలో విరివిగా చిత్రించబడ్డాయని తెలిపారు. బండారు శంకర్ పిడికెడు మట్టి నవలలు కూడా సహజత్వం, కళాత్మక జీవిత చిత్రణ, అణగారిన వర్గాల జీవితాలు అద్భుతంగా ఆవిష్కరించబడ్డాయని కొనియాడారు. మహాకవి గింజల నరసింహారెడ్డి మాట్లాడుతూ చక్కని పాత్ర చిత్రణ, దళితుల జీవ భాష పాఠకులను ఆకట్టుకుంటుందన్నారు. డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అస్తిత్వ సాహిత్యంలో పిడికెడు మట్టి నవల చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి యాదగిరిరెడ్డి, సృజన సాహితీ అధ్యక్ష కార్యదర్శులు పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, చింతల యాదగిరి, భాను, శ్రీ కొత్వాల్, నాంపల్లి శ్రీనివాస్, అంబటి నాగయ్య, బైరెడ్డి కృష్ణారెడ్డి, డాక్టర్ మండల స్వామి, ఏభూషి నరసింహ, శీలం భద్రయ్య, డాక్టర్ లేఖానంద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ చిట్యాల అధ్యక్షులుగా జోగు శేఖర్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బీఎస్పీ చిట్యాల మండల అధ్యక్షులుగా తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన జోగు శేఖర్‌ను నియమిస్తున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యావంతుడు శేఖర్‌ను నియమించామని నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల నూతన అధ్యక్షులు జోగు శేఖర్ మండల నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పజెప్పిన బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని కి నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్ కి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
నమ్మక తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
మంగళవారం | అక్టోబర్ 17, 2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎండ్లపల్లి విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఈనెల19వ తేదీ నుంచి మహబూబ్‌నగర్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్ 17 పోటీలకు సూర్యాపేట మండలం ఎండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి సూరారపు విజయ్ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఎంపికయ్యాడని ఆ పాఠశాల పీఈటీ కుంభం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విడం వెంకటేశ్వర్లు, సర్పంచ్ దండి సుగుణమ్మ, ఎస్ఎంసీ చైర్మెన్ సత్యమూర్తి, పాఠశాల ఉపాధ్యా యులు దండి రమేశ్,రవీందర్ పాల్గొన్నారు.



సీఎం చేతుల మీదుగా బీఫామ్ తీసుకున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

సీఎం కేసీఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లోనే ప్రగతిభవన్‌లో సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీఫామ్ తీసుకున్నారు.తనపై నమ్మకం ఉంచి తిరిగి రెండోసారి టికెట్ కేటాయిం చినందుకు సైదిరెడ్డి సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



సూర్యాపేటను దేశంలో నెంబర్ వన్ చేయడమే లక్ష్యం

- పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేసి 10 వేల మందికి ఉపాధి కల్పిస్తా
- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సంపదను పెంచి, ప్రజలకు పంచాలన్నదే కేసీఆర్ నినాదం అని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక వెంకటేశ్వర టౌన్ షిప్‌లో కాలనీ వాసులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. 2014 కు ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులను జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. అభివృద్ధి,సంక్షేమ రంగాలలో దేశంలో నే సూర్యాపేట అగ్రస్థానంలో ఉందన్నారు. సూర్యాపేటలో నెలకొన్న ప్రశాంత వాతావరణ ఫలితమే వస్తున్న డి మార్ట్, మాంగళ్య, సీఎంఆర్ వంటి వ్యాపార సంస్థలు



వెల్లువలా వస్తున్నాయన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ,మెడికల్ కాలేజ్, మహా ప్రస్థానం , ట్యాంక్బండ్ వాటి నిర్మాణాలు సూర్యాపేట కే తలమానికంగా మారినాయన్నారు.రాబోయే రోజుల్లో పారిశ్రామిక హబ్ ఏర్పాటు చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. దీని ద్వారా పదివేల మందికి ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల వచ్చిన ఐటీ పరిశ్రమను కూడా రాబోయే రోజుల్లో 5000 మందికి విస్తరిస్తానని తెలిపారు.ప్రజలపై దౌర్జనలు చేసేవారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని , గత పాలకుల హాయంలో జరిగిన దౌర్జన్యాలు ప్రజల మనస్సుల నుంచి ఇంకా చెరిగి పోలేదన్నారు. సూర్యాపేటను దేశంలో నెంబర్‌వన్ చేయడమే లక్ష్యమన్నారు.ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి ప్రజలంతా సూర్యాపేట అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మచ్చలేని రాజకీయం చేశా.. మరోసారి ఆశీర్వదించండి



- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మచ్చలేని రాజకీయం చేశానని.. మరోసారి ఆశీర్వదించాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురంలో మాజీ సర్పంచ్ చింతమల్ల సైదులుతో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.బీఆర్ఎస్ పాలన మొదటినుండి దగా మోసంతో కూడిన రాజకీయం చేశారని ఆరోపించారు. హుజూర్‌నగర్ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని, దానికి ప్రజలే సాక్ష్యం అన్నారు. ప్రజలు కట్టే టాక్స్‌ల నుండి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని,స్వతహాగా కేసీఆర్ జేబు నుండి ఇవ్వడం లేదన్నారు.మూడెకరాల భూ పంపిణీ చేస్తానని ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్రూం ఇళ్ల ఊసే లేదన్నారు.అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు.తమ పార్టీ అధికారంలోకి వస్తే తనకు మంచి పదవి దక్కుతుందని, ఈ ప్రాంతానికి మరోమారు ఎనలేని సేవలందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణఅధ్యక్షులు కొణతం చిన్నవెంకటరెడ్డి,నూకల సందీప్‌రెడ్డి, పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, బెట్టేతండా సర్పంచ్ మోతిలాల్‌నాయక్, నాయకులు కొణిజేటి జ్యోతిబాబు, యలంచెరువు రవీందరెడ్డి, మోడే మంగయ్య, తాళ్ల సురేష్‌రెడ్డి, రమావత్ పాండునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి,సిద్ధపంగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

19న సీఐటీయూ వర్క్‌షాప్

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈనెల 19న సూర్యాపేటలో జరిగే సీఐటీయూ జిల్లాస్థాయి వర్క్‌షాపును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు కోరారు. నేరేడుచర్ల మండలకేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు ఇవ్వడంలోగానీ, సమస్యలను పరిష్కరించడంలోగానీ, అసంఘటిత రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంలోగానీ, రైస్ మిల్ డ్రైవర్లు హమాలీలు సమస్యల పరిష్కరించడంలోనూ ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. సూర్యాపేటలో జరిగే వర్క్‌షాప్‌లో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలారామ్మూర్తి, గరిడేపల్లి మండల కన్వీనర్ ఎస్ కె.యాకుబ్, ఎడ్ల సైదులు, కోదాటి సైదులు, అంజి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వాగ్దానాల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సీఎంకేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో లోని వాగ్దానాలను అధికారంలో ఉండి ఇన్ని రోజులు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పని చేసిన కేసీఆర్ ప్రకటించిన వాగ్దానాలు నేటి వరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.గత వాగ్దానాలను అమలు చేయని కేసీఆర్ కొత్తహామీలను అమలుచేస్తానంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. దళిత, గిరిజనులకు మూడు ఎకరాల సాగు భూమి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి కల్పన, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పేదలకు గృహలక్ష్మీ ఇండ్లు, కేజీ టు పీజీ ఉచిత విద్య, గిరిజనులందరికీ పోడు భూమికి పట్టాలు ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ భృతి, 57 ఏండ్లు నిండిన వారికి పింఛన్, గొర్రెల మేకల పెంపకం దారులకు గొర్రెల పంపిణీ, బీసీ రుణాలు, మైనార్టీ రుణాలు, పూర్తిస్థాయిలో రైతుల రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, రైతాంగానికి ఉచితంగా ఎరువుల పంపిణీ, రైతులకు పంట నష్టపరిహారం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వంటి హామీలను నేటికీ అమలు చేసిన పాపానపోలేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారో సమాధానం చెప్పాలన్నారు.పదేండ్లుగా ప్రభుత్వ పథకాల కోసం 'ఒంటె పెదాలకు నక్క ఆశపడ్డ'చందంగా రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం ఇన్నేండ్లు ఎదురు చూసి మోసపోయారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలకు జీతాలు పెంచిన ప్రభుత్వం ఉద్యోగులకు మాత్రం ఐఆర్ ఇవ్వడం లేదని విమిర్శంచారు. ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న బీఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు.

యువత స్వయంకృషితో ఎదగాలి

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్

నవతెలంగాణ-మద్దిరాల



యువత స్వయంకృషితో ఎదగాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సిమెంట్ ఐరన్ మర్చంట్ దుకాణానిన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వంత శక్తితో ఎదగాలని ఒకరిపై మరొకరు ఆధారపడకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రేటినేని శ్రీనివాస్,తీగల వెంకన్నగౌడ్ ,రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

50 రోజుల తర్వాత అజ్ఞాతం వీడి జనంలోకి జానయ్యయాదవ్

- లక్ష ఓట్ల మెజారిటీతో జానయ్యను గెలిపించి, అసెంబ్లీకి పంపించాలి
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్
- బీఎస్పీలో చేరిన జానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



50 రోజుల నుండి అజ్ఞాతంలో ఉన్న డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి సోమవారం సూర్యాపేటకు చేరుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఎస్వీ కళాశాల వద్ద ఆయన అభిమానులు భారీ గజమాలను జానయ్య మెడలో వేసి ఘనస్వాగతం పలికారు.అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ర్యాలీ నిర్వహించారు.జిల్లాకేంద్రం నీలిరంగుమయంగా మారింది.జనం భారీగా తరలిరావడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి.అనంతరం జిల్లాకేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జానయ్య యాదవ్ మాట్లాడారు.50 రోజుల పోరాటంలో తమ కుటుంబానికి అండగా ఉన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేట 70 ఏండ్ల చరిత్రలో ఒకే ఒక్కసారి బీసీ బిడ్డ ధర్మభిక్షం మాత్రమే ప్రాతినిధ్యం వహించారన్నారు.అనంతరం అగ్రవర్ణాల కుట్రలలో నియోజక వర్గంలో బహుజనులను పోటీ చేయకుండా ఎన్నో కుట్రలు చేశారన్నారు..ఏ పార్టీ నుండి అగ్రవర్ణ నాయకులు వచ్చిన కడుపులో పెట్టుకొని గెలిపించారని తెలిపారు. సూర్యాపేటకు సంబంధం లేని వ్యక్తి కనీసం వార్డు సభ్యునిగా కూడా గెలవలేని జగదీశ్‌రెడ్డిని గెలిపించుకున్న ఘనత సూర్యాపేటప్రజలదేనని ఆరోపించారు.2018లో ఆయన గెలుపు కోసం తాను చేసిన పాత్ర ఏందో అందరికి తెలుసని,అర్ధరాత్రి గెలుపు కోసం కన్నీరు పెట్టుకున్న చరిత్ర ఆయనదని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా పని చేసిన వారికి చైర్మెన్ పదవి ఇస్తామని డబ్బులు తీసుకున్నది నిజం కాదా! అని ప్రశ్నించారు. తన భార్యను చైర్మెన్ చేస్తామని డబ్బులు తీసుకున్నది నిజం కాదా!తీసుకున్న డబ్బులకు బాధ్యత తీసుకోవాలని అడిగినందకే తనపై కేసులు పెట్టి ఇలాంటి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.వందలాది కాంట్రాక్టర్ల కడుపు కొట్టి ఒకే వ్యక్తికి కాంట్రాక్టులు ఇచ్చి రూ.కోట్లు వెనుక వేసుకున్నది నిజం కాదా ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.మెడికల్ కాలేజ్ మాస్టర్ ప్లాన్ మార్చి రూ.కోట్లు సంపాదించారని ఆరోపించారు.కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం రోడ్ల మీద వ్యాపారం చేసుకోకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం కట్టారని ధ్వజమెత్తారు.2014 ముందు 200 ఖర్చు పెట్టలేని మంత్రి నేడు రూ.వేల కోట్లు ఎట్లా సంపాదించారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.నాగారం బంగ్లా చుట్టూ కబ్జా చేసిన భూములు,కలెక్టరేట్ పేరుతో పేద రైతుల నుండి భూములను గుంజుకొని భూముల రేట్లు పెంచారని విమర్శించారు.రూ.కోటి సుపారీ ఇచ్చిన వ్యక్తితోనే నాపై తప్పుడు కేసులు పెట్టించాడని ధ్వజమెత్తారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులను తమ వ్యవహార శైలిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. అగ్రకుల నాయకత్వంలో పనిచేసే బహుజనులు ఇప్పటికైనా బయటకు రావాలని బీసీల ఆత్మగౌరవాన్ని బలి చేయవద్దని,రాబోయేది బహుజన రాజ్యమేనని గుర్తుంచుకోవాలని కోరారు.బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జానయ్య యాదవును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించి, అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఒకే రోజులోనే 74 కేసులు జానయ్య యాదవ్ పై పెట్టించడంతో పాటు ఆ కేసులను సూర్యాపేట జిల్లా కోర్టులో ఎవరు వాదించొద్దని బార్ కౌన్సిల్ కు హుకూం జారీ చేయడం మంత్రి జగదీశ్‌రెడ్డి నీచ రాజకీయ చరిత్రకు నిదర్శనమని విమర్శించారు. ఈ సమావేశంలో అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వట్టే రేణుక, రాష్ట్ర కార్యదర్శి బుడిగ మల్లేష్ యాదవ్, కొండబీమయ్య, చెడపంగు రవికుమార్, రాపోలు నవీన్‌కుమార్, దేశగాని సాంబశివగౌడ్, వెంపడి నాగమణి, దాసరి శ్రీను, పెదమర్తి ఉపేందర్, చాంద్‌పాషా, నీలాబాయి, లింగానాయక్, నకిరేకంటివెంకన్న, మేడిప్రియదర్శిని, ఆవుదొడ్డి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ వెంటనే చేయాలి

రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నెమ్మికల్ గ్రామంలోని గ్రామీణ వికాస్ బ్యాంక్ ముందుధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం రుణమాఫీ పూర్తి కాలేదన్నారు. దీంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందని, ప్రభుత్వం వెంటనే రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేసి రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బ్యాంకు మేనేజర్ దేవకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బెల్లంకొండ చక్రయ్య, గుండు లింగయ్య, కొల్లు వెంకన్న, రేణిగుంట్ల రవి, గంపల ఎల్లయ్య, బొప్పాని కనకమ్మ,కోతి లక్ష్మారెడ్డి మూల విజయ రెడ్డి, గోలి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభాస్థలిని పరిశీలించిన మంత్రి

నవతెలంగాణ-తిరుమలగిరి



అక్టోబర్ 29 ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే సీఎం కేసీఆర్ పాల్గొననున్న తుంగతుర్తి సమర శంఖారావం బహిరంగ సభా స్థలాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరిశీలించారు.వీరి వెంట బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు గుండగాని అంబయ్య, ,కల్లెట్లపల్లి శోభన్ తదితర నాయకులు ఉన్నారు.

హోరెత్తిన ప్రజాఆశీర్వాద ర్యాలీ

నవతెలంగాణ-కోదాడరూరల్



నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీకి వేలాదిగా గులాబీ శ్రేణులు సోమవారం తరలివచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్‌కు మరోసారి సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించి, బీఫామ్ అందుకొని నియోజకవర్గానికి రాగా గులాబీశ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.మునగాల మండలం మాదారం గ్రామం నుండి కోదాడ వరకు వేల బైకులు, కార్లతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 ఏండ్లలో జరగని అభివృద్ధి ఐదేండ్లలో చేసి చూపామన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు.కేసీఆర్ మేనిఫెస్టో చేసి ప్రతి పక్షాలు చతికిల పడ్డాయన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ ఇటువంటి ప్రజాసంక్షేమ మేనిఫెస్టో ప్రకటించలేదన్నారు.మల్లయ్యను భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా పంపించాలన్నారు. పట్టణంలోని బొడ్రాయి, ముత్యాలమ్మ దగ్గర ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, శ్రేయోభిలాషులు, మల్లన్న యువసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ఎమ్మెల్యేను గెలిపిస్తాయి

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ తొమ్మిదేండ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలే వచ్చే నెలలో జరగనున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని బీఆర్ఎస్ అనుబంధ యువజన సంఘం జిల్లా నాయకులుఅడ్డబొట్టు చారి అన్నారు. సోమవారం ఆయన మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.గాదరి కిషోర్ కుమార్ శాసనసభ్యులుగా గెలిచిన 9 సంవత్సరాలలో తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. మిషన్ భగీరథతో పాటు పాలేరు జలాలతో తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు మంచినీరందిస్తున్నామని తెలిపారు.గాదరి గెలుపుకోసం తమ యువజన సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి మండలంతో పాటు అన్ని మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామని చెప్పారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామా నికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు సోమవారం ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానిం చారు.చేరిన వారిలో మూల వెంకన్న, జెట్టి వెంకన్న, వెంకటేశ్వర్లు, వీరన్న, మధుసూదన్‌రెడ్డి, వంగరి సోమయ్య, మల్లయ్య, చంద్రయ్య, వెంకన్న ఉన్నారు.

హెల్తీపై హాస్పిటల్‌లో విజయవంతంగా రెండు క్లిష్ట ఆపరేషన్లు



నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నో సంక్లిష్ట ఆపరేషన్లను సవాలుగా తీసుకొని విజయవంతంగా పూర్తి చేసిన సూర్యాపేట హెల్తీ పై హాస్పిటల్ తన పరంపరని కొనసాగిస్తూ, అదే దారిలో ఇటీవల రెండు క్లిష్ట ఆపరేషన్లు నిర్వహించింది.కట్టంగూర్ గ్రామానికి చెందిన గోగు రామలింగయ్య (60) కుడి కిడ్నీ పై భాగాన మల్టిపుల్ స్టాయాగామ్ క్యాలికులస్ సమస్యతో తీవ్ర అవస్థపడి పలు హాస్పిటళ్లు తిరిగి సోమవారం హెల్తీ పై హాస్పిటల్‌కు వచ్చాడు.ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహించగా కిడ్నీ మొత్తం పలు రాళ్లతో,ఒక పెద్ద రాతి ముద్దలాగా మారి ఉండడం గుర్తించారు.అత్యంత క్లిష్టంగా ఉన్న కండిషన్ హెల్తీపై హాస్పిటల్ వైద్య బృందం నైపుణ్యంతో విజయవంతంగా చికిత్స పూర్తి చేసి రాళ్లన్నింటిని తొలగించి ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం విశేషం.ఇదిలా ఉండగా మరో కేసుకు సంబంధించి సూర్యాపేట పట్టడానికి చెందిన అల్లి వరప్రసాద్ (59) ఆరేండ్లుగా షుగర్,బీపీ,దీర్ఘవ్యాధులతో తీవ్ర బాధపడుతూ గతంలోనే ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. పైగా 2d ఎకో పరీక్షలో ఈఎఫ్ కేవలం 35 శాతం మాత్రమే ఉండడం గమనార్హం. ఇటీవల ఆయనకు బైక్ ప్రమాదంలో తుంటి విరిగింది. పేషెంట్ ప్రాణానికే ప్రమాదంగా మారే క్లిష్టమైన ఆపరేషన్‌ను కూడా హెల్తీ పై హాస్పిటల్ వైద్య సిబ్బంది సవాల్‌గా తీసుకుని విజయవంతంగా చికిత్స చేసింది.ఈ రెండు కేసులకు సంబంధించి పేషెంట్లు వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ హెల్తీపై హాస్పిటల్ వైద్యానికి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అర్వపల్లికి తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తిరుమలగిరి

అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ సోమవారం బీఫామ్‌తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.తన గెలిపే లక్ష్యంగా తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం మళ్లీ గెలిపించి ఆశీర్వదించాలని ప్రజలను వేడుకుంటూ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రచార శంఖారావం ప్రారంభించారు. ప్రజలు బ్రహ్మరథం పడుతూ కిశోరన్న జైజైల నినాదాలతో ఎన్నికల ప్రచారం యాత్ర ప్రారంభమైనది. పూజా కార్యక్రమానికి తిరుమలగిరి మండలానికి చెందిన పలువురు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ తిరుమలగిరిమండల అధ్యక్షులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, సందీప్ నేత, దూపటి రవీందర్, కందుకూరు బాబు, రవీందర్, నాని, ఎస్‌కె.పాషా, మధు, తదితరులు పాల్గొన్నారు.

మనగ్రోమోర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మద్దిరాల



మన గ్రోమోర్ సెంటర్‌లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులను రైతులు కొనుగోలు చేసి అధిక దిగుబడులు పొందాలని ఎస్ఐ రవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎక్స్‌రోడ్డు చౌరస్తాలో కోరమండల్ కంపెనీ వారు నూతనంగా ఏర్పాటు చేసిన మన గ్రోమోర్ సెంటర్ 820 వ బ్రాంచిని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మార్తా అనిత కృష్ణమూర్తి, కంపెనీ ఏరియా మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ తిరుపతిరెడ్డి,కంపెనీ సిబ్బంది మహేందర్, వెంకటేష్, చిరంజీవి, వెంకటేశ్వర్లు, రాజు, అంజయ్యరైతులు వడ్డాణం రవీందర్‌రావు,సరెడ్డివెంకట్‌రెడ్డి, పాక వీరయ్య, బెడద వెంకన్న, భూతం సతీష్, మల్లేష్,రాంపాక వెంకన్నపాల్గొన్నారు.

కేసీఆర్ ప్రజలకు చేసింది నిల్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

తెలంగాణలో తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని కేంద్ర ఐటీ కమ్యూనిటీ శాఖ సహాయ మంత్రి రాజు చంద్రశేఖర్ అన్నారు.సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని జీవీపీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం మోసగిస్తుందన్నారు.కుటుంబపాలనతో తెలంగాణ వెనకబడి పోయిందన్నారు.తెలంగాణలో ప్రతి నియోజకవర్గంలో ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు.రైతులకు మద్దతుగా నిలిచింది బీజేపీ ప్రభుత్వమేనన్నారు.తెలంగాణలో తీసుకొచ్చిన ప్రతి అభివృద్ధి పనిలో కేంద్రప్రభుత్వం పాత్ర ఉందన్నారు.బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ప్రజలు అభివృద్ధి చేసే పార్టీలకే ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మఠంపల్లి

సీపీఐ(ఎం) జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ ఈనెల17 ,18వ తేదీల్లో సూర్యాపేట జిల్లాకేంద్రంలో శిక్షణా తరగతులు జరుగుతున్నాయన్నారు.తరగతులకు పార్టీ మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు,ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.ఈకార్యక్రమంలోమండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్,శాఖంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, కె.వెంకట్‌రెడ్డి, ఆర్.వినోద్, చల్లా లింగయ్య, కంటుకోటయ్య, ఆర్.వాలిబాయ్, బి.సాంబయ్య డి.హరియా, పొడిచెట్టి రాము పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని వెనక్కు తీసుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు.ఈవిషయమై సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ వి.సరితకు వినతిపత్రం అందజేశారు.కోఆపరేటివ్ బ్యాంకులలో కార్పొరేట్ సంస్థలకు,బడాపెట్టుబడిదారులకు ప్రవేశం కల్పించే చట్టం తీసుకొచ్చిన దానికి నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో బాలేబోయిన రవి, కందుకూరు సైదులు, ఎరగాని నాగయ్య,కట్టెకోల నారాయణ, కాసాని లక్ష్మీ, బొడ్డు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను కాపీ కొట్టిన కేసీఆర్

నవతెలంగాణ-తిరుమలగిరి

సీఎం కేసీఆర్ ఆదివారం ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కాంగ్రెస్ ఇటీవల ప్రకటించిన పథకాలనే కాపీ కొట్టారని తెలంగాణ ఉద్యమ నాయకుడు భాషపంగు భాస్కర్ అన్నారు.సోమవారం ఆయన తిరుమలగిరిలో విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ నేటి వరకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అవసరం లేని అమలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు కేసీఆర్ కుట్రలను తిప్పికొట్టి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని కోరారు.

యువత స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



యువత స్వయం ఉపాధిని ఏర్పాటుచేసుకోవాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన జగన్నాథ్ ట్రేడర్స్ డిపో షాప్‌ను ఆయన ప్రారంభించారు. షాప్ నిర్వాహకులు తిరందాసు జగన్నాథ్‌ను రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ వ్యాపార రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందులో భాగంగా ఇక్కడ స్టీల్, సిమెంట్ ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరందాసు రామలింగం, హనుమంతు, వెంకటేశ్, దేవరపల్లి గణేశ్, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

'ఆలేరులో బీఆర్ఎస్‌దే గెలుపు'

నవతెలంగాణ-బొమ్మలరామారం



సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ముందుగానే వివిధ పార్టీల చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని పెద్ద పర్వతాపురం గ్రామం నుండి యువకులు భారీ ఎత్తున పార్టీలో చేరారు.అనంతరం మహేందర్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్ నిలిచిందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ కుటుంబ సభ్యులందరూ కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గడపగడపన ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జింక నరేందర్, నాయకులు బాలరాజ్, శ్రీనివాస్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను చూడడానికి కదం తొక్కిన గులాబీలు

● సభ సక్సెస్.. సభికుల్లో నిరుత్సాహం

● కేసీఆర్ 13 నిమిషాల ప్రసంగం

నవతెలంగాణ-భువనగిరి



రాష్ట్ర ముఖ్యమంత్రిని కేసీఆర్ ను చూడడానికి పెద్ద ఎత్తున భువనగిరి నియోజకవర్గ ప్రజలు చేతిలో గులాబీ జెండాలు పట్టుకొని వాయిద్యాలతో నృత్యం చేస్తూ అంగరంగ వైభవంగా విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన సభ స్థలానికి ప్రజలు చేరుకున్నారు. ఊహించని విధంగా జన సమీకరణ జరగడంతో సభ సక్సెస్ అయ్యింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాక కోసం వారు ఎదురు చూశారు. భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టిఆర్ఎస్ బహిరంగ సభ సభలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నిర్వహించారు . ఆ సభకు విచ్చేసిన కేసీఆర్ సబికులను ఉద్దేశించి 50 వేల మంది పైగా పట్టే ఖాళీ స్థలంలో సభను ఏర్పాటు చేయాలని తను కోరానని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కి ఈ యొక్క కళాశాల ఆవరణ సెంటిమెంట్ అని పేరు కొనడంతో సెంటిమెంట్ గౌరవించి సభ చేసుకోమని చెప్పినట్లు తెలిపారు. సమయం లేదని హెలికాప్టర్ తెచ్చుకుంటే ఇదే తంతాలని పేర్కొన్నారు. కెసిఆర్ తన ప్రసంగంలో ముఖ్యంగా తనలో ఉన్న చాతుర్యము సామెతలు, వెటకారాలు లాంటి విమర్శనాస్త్రాలు లేకపోవడంతో పెద్దగా ప్రభావితం చూపలేకపోయాయి. కాంగ్రెస్ వస్తే మూడు గంటల విద్యుత్ వస్తుందని, ధరణి పోర్టు రద్దయి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. మాజీ పిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య టిఆర్ఎస్ లో చేరాడని తెలిపారు కాంగ్రెస్ విధానాలకు నచ్చగా బీఆర్ఎస్ లో చేరారని అతన్ని గౌరవించాలని కోరారు. ధరణి పోర్టు కోసం పదేపదే ప్రస్తావించారు కాళేశ్వరం బస్వాపురం ప్రాజెక్టు పూర్తి చేసి ప్రారంభిస్తారని తెలిపారు. భువనగిరికి ఐటీ పార్కు ఇండస్ట్రియల్ పార్కు తెస్తారని చెప్పిన రెండు వాక్యాలు తప్ప సబికులలో స్పందన లేదు. ఐదు గంటల 25 నిమిషాలు కెసిఆర్ ప్రసంగం కోసం పెద్ద ఎత్తున వేచి చూసిన ప్రజలకు ఆయన ప్రసంగం సభకులను ఆకట్టుకోలేదు. ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా భువనగిరికి చేరుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో ఐదు గంటల 25 నిమిషాలకు సభా వేదిక మీదికి చేరుకున్నారు మంత్రి ఎమ్మెల్యే మాట్లాడిన కొద్దిపాటి నిమిషాలకే ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఐదు గంటల 29 నిమిషాలకు ప్రసంగం ప్రారంభించి ఐదు గంటల 42 నిమిషాలకే ముగించారు. భువనగిరి ఎమ్మెల్యేకు పెద్ద పదవి కేటాయిస్తానని లేక భువనగిరి నియోజకవర్గానికి వరాలు కురిపిస్తారని చూసిన స్థానిక ప్రజలకు ముఖ్యంగా సాధారణ ప్రజలకు ఆయన ప్రసంగం రుచించలేదు. పలువురు తన ఆరోగ్యం పైనే చర్చించుకున్నారు

టీడీపీ మండల అధ్యక్షునిగా హన్నూబాయి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సోమవారం టీడీపీ మండల నూతనకమిటీని మాజీ మార్కెట్ చైర్మన్, ఆ పార్టీ సీనియర్ నాయకులు బడుగు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా ఎమ్‌డి. హన్నూబాయిని నియామకం చేస్తూ ఉత్తర్వు పత్రాలను అందజేశారు. ఉపాధ్యక్షునిగా మారగోని అశోక్‌గౌడ్, నల్ల పర్వతాలుయాదవ్, ఎడ్ల రాంరెడ్డి, ప్రధానకార్యదర్శిగా సిలివేరు నర్సింహా, కార్యనిర్వహణ కార్యదర్శులుగా గంగాపురం వెంకటేశ్, తడక కోటేశ్వర్, కార్యదర్శులుగా సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, తీగుళ్ల అయిలయ్య, చీకూరి నర్సింహా, అధికార ప్రతినిధిగా పాశం రఘుపతి, కోశాధికారిగా నూనె వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా ఉపేంద్రచారి, దేప నాగేశ్, గుర్రం కృష్ణ, బండారు శంకరయ్య, చిర్రగోని బిక్షపతి, చీకూరి నర్సింహా, కందగట్ల హరిశంకర్, దబ్బటి జంగయ్య, బోయ యాదయ్య ఎన్నికయ్యారు.

కేసీఆర్ నుండి బీఫామ్ అందుకున్న గొంగిడి సునీత

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆలేరు శాసన సభ్యురాలు, రాష్ట్ర ప్రభుత్వ విప్పుగొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్ ప్రగతి భవన్ లో బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభ్యున్నతికి పాటుపడతానని హామీ ఇచ్చారు.

చేనేత సమస్యలపై పాలకులను నిలదీయండి

● చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-భువనగిరి

కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల విధానాలతో, చేనేత పరిశ్రమ మనుగడనే, ప్రశ్నార్ధకం చేసిన పాలకులను ఈ ఎన్నికల్లో నిలదీయలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపు నిచ్చారు. సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ తొమ్మిదేండ్ల పాలనలో, చేనేత పై సబ్సిడీలను పూర్తిగా తొలగించి, ఎన్నడూ లేని విధంగా నూలు, రంగులు, బట్టలపై జీఎస్టీ పేరుతో పన్నులువేసి, చేనేత పరిశ్రమను నిర్వీర్యం చేసిందని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించి,బట్టల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఉపాధి కల్పించాలని కోరుతున్నా పట్టించుకోని పాలకులను గ్రామాలలో నిలదీయాలని చేనేత కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో గర్దాసు నర్సింహ, గంజి నారాయణ ఉన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యం

నవతెలంగాణ యాదగిరిగుట్ట రూరల్

సబ్బండ వర్గాల అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని, సామాన్యుల కోసం కేసీఆర్ అనేక పథకాలు తీసుకొచ్చారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతాయన్నారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చోల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, మిట్ట వెంకటయ్య, వైస్ చైర్మన్ కాటంరాజు, టిఆర్ఎస్ బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు కవిడే మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-వలిగొండరూరల్

భువనగిరిలో సీఎం కెసిఆర్ పాల్గొననున్న ప్రజా ఆశీర్వాద సభకు వలిగొండ మండలంనుండీ స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి 200 వాహనాలలో సుమారుగా 10 వేల మంది బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు బయలుదేరి భువనగిరికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, పడమటి మమతా నరేందర్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, వంగాల వెంకన్న, గూడూరు శివ శాంత్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి,గూడూరు శ్రీధర్ రెడ్డి, దేగల పాండరి,సోలిపురం సాగర్ రెడ్డి, కొమురెల్లి సంజీవ రెడ్డి, నోముల మల్లేశం, మద్దెల మంజుల,వంగాల బిక్షపతి, గుడిసె నరసింహ రాజేశ్వరి, మద్దెల సందీప్, మాదా శంకర్, జహంగీర్, నిమ్మల శ్రీనివాస్, దంతూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక సాయాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, పీఎం విశ్వకర్మ పథకం ద్వారా, వృత్తిదారులు విశ్వకర్మలు, మంగలి, చాకలి, టైలర్ వృత్తిదారులు, కార్పెంటర్లు, మేదర,కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, ఫుట్వేర్ మేకర్స్, చెప్పుల తయారీదారులు, చేపల వృత్తిదారులు, బవన కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆలేరు మండల సిఎస్ సి, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు పటేల్. వంశీ రెడ్డి ఆలేరు పట్టణంలో సోమవారం తెలిపారు. గ్రామీణ పట్టణ వెనుకబడిన తరగతుల వారు వృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందని, అతి తక్కువ వడ్డీతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

ప్రజాక్షేత్రంలో బీర్ల ఐలయ్యకు ఓట్లు వేసి గెలిపించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజాక్షేత్రంలో బీర్ల ఐలయ్యకు ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి, ఓట్లు వేసి గెలిపించాలి అని కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్, ఆకుల గణేష్ యాదవ్, ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడ్ల నరేష్, నీలం పద్మ, బూడిద శీను, బూడిద భాస్కర్, ఎండి సలాం, సయ్యద్ మహమ్మద్, గుండు నరసింహ గౌడ్, బరిగే రామచందర్, మోత్కుపల్లి నవీన్ కుమార్, బూడిద మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి. మహేందర్ రెడ్డి అన్నారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డ్‌కి చెందిన యూత్ నాయకులు శనివారం, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చింతపండు మహేష్, తోక హరీష్, తోక వికాస్, విక్కుర్తి వినోద్, మార్గం సాయి, ఆలేటి విక్రమ్, కంసాని. బన్నీ, నీరటి. నరేష్, ఎద్దుల.కరుణాకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య గారు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట. మల్లేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి. వెంకటేష్, వార్డ్ అధ్యక్షుడు సీసా సత్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కూతాటి. అంజన్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పట్ట ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ , మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్, బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షుడు బింగి గణేష్, ఆలేరు పట్టణ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ బాసాని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి కుట్టు మిషన్ పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్థానిక పొచ్చమవాడకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మధుకు జీవనోపాధి కొరకు కుట్టు మిషన్‌ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కే సాగర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, మండల నాయకులు మోతే వెంకటేష్ పాల్గొన్నారు.

నలందలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల విద్యార్థినులు సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలు ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.విష్ణుకుమార్, చైర్మన్ బత్తుల శంకర్, కార్యదర్శి రాజశేఖర్, డైరెక్టర్లు దుర్గయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయి

● ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-బొమ్మలరామారం



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల జీవితాలు మెరుగు పడతాయని ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా బీర్ల ఐలయ్య పేరును అధిష్టానం ప్రకటించిన వెంటనే ఆయన సోమవారం నుంచే బొమ్మలరామారం మండల కేంద్రంలో ప్రచారంలో దూకుడు పెంచారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు బొమ్మలరామారం మండల కేంద్రంలోని గట్టు మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పెద్ద పర్వతాపురం, మునిరాబాద్, ప్యారారం, సోమాజిపల్లి, సోలిపేట, బోయిన్ పల్లి, వాలు తండా, సీత తండా, లక్క తండా, గోవిందు తండాలో, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని రకాలుగా నష్టపోయారని రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తా అని అప్పుల తెలంగాణగా మార్చి తన కుటుంబాన్ని మాత్రం బంగారు కుటుంబంగా మార్చుకున్న ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘానికి చెందిన నలభై మంది యువకులు ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, మహిళా అధ్యక్షురాలు సునీత,సర్పంచ్ రాంపల్లి మహేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేష్, యూత్ అధ్యక్షులు శ్రావణ్ ప్రసాద్ రెడ్డి,యువజన విభాగ ప్రధాన కార్యదర్శి బొబ్బిల నర్సిరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ హేమంత్ రెడ్డి,శ్రీహరి నాయక్,సర్పంచ్ తిరుమల కవిత వెంకటేష్ గౌడ్, యంజాల కళ,మర్రి కృష్ణ రెడ్డి, ప్రేమ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ముందస్తు చర్యలు



● అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఎన్నికల నిర్వహణ కొరకు ఆలేరు 97 నియోజకవర్గంలో ముందస్తుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని , ఎన్నికల అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్, వీరారెడ్డి అన్నారు. 97 ఆలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని బూతు స్థాయి అధికారులు, బిఎల్ఓ సూపర్వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, సెక్టోరియల్ అధికారులచే ఆలేరు మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. బూతు స్థాయి అధికారులు, ప్రతి ఒక్కరి ఓటు ను ఓటర్ లిస్ట్ లో క్షుణ్ణంగా పరిశీలించి వికలాంగులు, 80 సంవత్సరముల వయసు దాటిన వయోవృద్ధ ఓటర్లను జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ యొక్క సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పాటించాలని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు తమ ,తమ పోలింగ్ బూత్ ల కనీస సౌకర్యాలు చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆలేరు తాసిల్దార్, ఎన్నికల అధికారి, శ్రీనివాస్ రెడ్డి , ఎంపీడీవో, జ్ఞాన ప్రకాష్ రావు, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన ఎంపీడీవో ,మండల తహసీల్దార్, ఎంపీ ఓ , బి ఎల్ ఓ లు పంచాయతీ కార్యదర్శులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ బీఆర్ఎస్‌తోనే సాధ్యం

● బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



బంగారు తెలంగాణ బిఆర్ఎస్ తోని సాధ్యమని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణం గొంగిడి నిలయంలో, సోమవారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం సామాన్యుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. మోటకొండూరు మండలం ఆరెగూడెం గ్రామం వందమంది గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పైళ్ళ పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వార్డు మెంబరు కొల్లూరి గణేష్, పార్టీ సీనియర్ నాయకులు గాజుల మల్లేశం, పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కొల్లూరి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు, బొల్ల సిద్ధులు, బరిగెల వెంకటేష్, కొల్లూరి మహేందర్, కొల్లూరి శ్రీకాంత్, కొల్లూరి నరసింహ, కొల్లూరి కర్ణాకర్, కొల్లూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

చాడ గ్రామం నుండి 50 మంది చేరిక..

మోటకొండూరు మండలం చాడ గ్రామంలో నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు 50 మంది బిఆర్ఎస్ పార్టీలో గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాల్గా సిద్ధులు, నియోజకవర్గ యూత్ కార్యదర్శి కంకటి నరేష్ గౌడ్, పిఎసిఎస్ వంగపల్లి డైరెక్టర్ ఎండి మహమ్మద్, వెంకటేష్, చాడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బెజ్జరబోయిన సతీష్, ముస్త్రాల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురం నుండి 100 మంది చేరిక..

గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన 100 మంది డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి ఖలీల్, ఏఎంసీ మోత్కూర్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, జెడ్పిటిసి గుండాల గోల్కొండ రాములు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరి కాశయ్య, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఉపసర్పంచ్ సీతారామపురం పాలడుగు మల్లేష్, యూత్ వైస్ ప్రెసిడెంట్ నియోజకవర్గం యూత్ కమిటీ మలిపెద్ది విక్రమ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెపాక స్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ, అభివృద్ధి ఫలాలు



● ఇంటింటి ప్రచారం ప్రారంభించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

కాంగ్రెస్ తోనే పేదలకు సంక్షేమం అభివృద్ధి ఫలాలు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టలో సోమవారం, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద నూతన ఫార్చునర్ వాహనానికి, నూతన ప్రచార రథానికి, పూజలు నిర్వహించి ప్రచారాన్ని బీర్ల ఐలయ్య ప్రారంభించారు. అనంతరం సైదాపూర్ గ్రామంలో శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదగిరిగుట్టలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ నిరుద్యోగులను మోసం చేస్తూ విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అందెం సంజీవరెడ్డి, మాజీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్ గౌడ్, కౌన్సిలర్లు ముక్కర్ల మల్లేష్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బందరపు బిక్షపతి గౌడ్, ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, మధు పాల్గొన్నారు.

రూ. కోటీ 82 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ వద్ద ఆదివారం సాయంత్రం వరకు నలుగురు వ్యక్తుల నుండి రూ.1 కోటి 82 లక్షలు నగదును చౌటుప్పల్ పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు.ఎన్నికల నియమావళి ప్రకారంగా ఒక వ్యక్తి నుండి 50 వేలు నగదు మించితే వాటికి ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది.ఈ నలుగురు వ్యక్తుల నుండి ఎటువంటి దృవపత్రాలు లేకుండా నగదును తల్లిస్తున్న సందర్బంగా పోలీసుల తనిఖీల్లో పంతంగి టోల్గేట్ చెక్ పోస్ట్ వద్ద నగదును పట్టుకోవడం జరిగింది వాటిని ట్రెజరీ కార్యాలయం నల్గొండ వద్ద డిపాజిట్ చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి తెలిపారు.

మనసొప్పక మళ్లీ బీఆర్ఎస్‌లోకి

నవతెలంగాణ-ఆలేరు టౌన్

తెలంగాణ ఉద్యమ నాయకుడు మాటూరు రవి నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో ఆలేరు పార్టీ కార్యాలయం వద్ద బీర్ల ఐలయ్య సమక్షంలో చేరారు. కాగా మనసు ఒప్పుకోకపోవడంతో తాను తిరిగి ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత నిలయంలో గొంగిడి మహేందర్ రెడ్డిల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పర్ శకరయ్య, ఆలేరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు. బాలస్వామి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు వెంకటయ్య, ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ రచ్చ రామ్ నర్సయ్య, సరాజ్ పేట, ఉపసర్పంచ్ మహేందర్, మాజీ ఎంపీటీసీ భాకి ఆనంద్ పాల్గొన్నారు.

దారి కనబడకుండా ఫ్లెక్సీ బోర్డు ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నుండి బహదూర్ పేట వెళ్లే రోడ్డు మార్గం మలుపు వద్ద దారి కనబడకుండా ఒక వెంచర్‌కి సంబంధించిన బోర్డు పెట్టడంతో అటువైపుగా తిరిగే వాహనదారులు ఎదురుగా ఏ వాహనం వస్తుందో గుర్తించలేని స్థితి నెలకొంది. మూల మలుపు వద్దనే వెంచర్ బోర్డ్ ఏర్పాటు చేశారు. మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ముందస్తుగానే ఆ బోర్డును వెంటనే తీసివేయలని బహదూర్పేట ప్రజలు స్థానిక కౌన్సిలర్ ఆర్ నరసింహులు, మున్సిపల్ చైర్మన్, వి. శంకరయ్య, మున్సిపల్ కమిషనర్ చక్రపాణిలను కోరుతున్నారు.

'యువత ఆర్థికాభివృద్ధి సాధించాలి'

నవతెలంగాణ-రాజాపేట

యువత ఆర్థిక అభివృద్ధి సాధించి జీవనం ముందుండాలని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాత్రి రాజపేటలో గుర్రం బాబు టెంట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అరుణ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి భారత దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణను అభివృద్ధి సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామిరెడ్డి , గౌటే లక్ష్మణ్,కాకర్ల ఉపేందర్, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం ,భాస్కర్ గౌడ్, భూపతి బాలరాజ్, సత్యనారాయణ, రేగుసిద్ధులు, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఒగ్గు, డోలు కళాకారులకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలంలోని ,టంగుటూరు గ్రామానికి చెందిన కళాకారులు , బండి. రమేష్, జూకంటి. గణేష్, బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా దేశ రాజధాని న్యూఢిల్లీలో సోమవారం ఒగ్గుడోలు కళారత్నం అవార్డ్ అందుకున్నారు. షాలువా, మేమేంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ నిర్వాహకులు పాల్గొన్నారు.

కేసీఆర్ సభ నేపథ్యంలో ముందస్తు అరెస్టులు

నవతెలంగాణ-భువనగిరి రూరల్

సోమవారం భువనగిరిలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు నిర్వహించారు. బస్వపురం భూ నిర్వాసితులు, ట్రిభుల్ ఆర్ బాధిత రైతులు, భువనగిరి బంద్‌కు పిలుపు నిచ్చిన శివసేన నాయకులను అరెస్ట్ చేశారు. పోలిసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సీఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా ముందస్తుగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో భూ నిర్వాసితుల నాయకులు వల్దాస్ రాజ్ కాళభైరవ, బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మేటి మహేష్, ట్రిబుల్ ఆర్ బాధిత రైతుల నాయకులు ఆవుశెట్టి పాండు యాదవ్, బజెపి నాయకులు ఈదులకంటి కరుణాకర్ ఉన్నారు.

ఆలేరు బరిలో సీపీఐ

నవతెలంగాణ-రాజపేట

రానున్న ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి సీపీఐ బరిలో ఉంటున్నదని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య పేర్కొన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అధ్యక్షతన సోమవారం రాజపేటలో పార్టీ మండల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరితే కమ్యూనిస్టు పార్టీకి ఇవ్వాలన్నారు. లేనియెడల ఆలేరులో సిపిఐ పోటీలో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాజయ్య మండల కార్యదర్శి సహాయ కార్యదర్శులు ఇంజ హేమలత, బొద్దుల ఆదినారాయణ,రచ్చ నర్సింహులు, బాబుపేట వెంకటయ్య, ఆకుల బాల నర్సయ్య, శ్రీనివాసు,మంగ ఐలయ్య ఇస్తారు, కోటయ్య, పిల్లల మరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో భారీగా పట్టుబడిన నగదు

నవతెలంగాణ-వలిగొండ రూరల్



భువనగిరి చిట్యాల రహదారిపై ఎన్నికలలో భాగంగా సోమవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా స్కూటి డిక్కీలో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న వ్యక్తి నుండి రూ.3,01,650 నగదు స్వాధీనం చేసుకున్నారు. డబ్బులు తీసుకుపోతున్న వ్యక్తి సరైన ఆధారాలు చూపలేక పోవడంతో స్వాధీనం చేసుకున్న నగదు ను భువనగిరి డీటీవో వద్ద జమచేసినట్లు స్థానిక ఎస్సై ప్రభాకర్ తెలిపారు.





ప్రజా ఆశీర్వాద సభలో అపశృతి

నవతెలంగాణ-భువనగిరి

ప్రజా ఆశీర్వాద సభలో అపశృతి చోటుచేసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజా ఆశీర్వాద సభకు కేసీఆర్ సోమవారం సాయంత్రం సందర్భంగా సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు. సభకు హాజరైన కార్యకర్త హఠాత్తుగా సొమ్మసిల్లి పడిపోయారు. మృతుడు పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన సత్తయ్య గా పోలీసులు గుర్తించారు గుర్తించారు అక్కడే ఉన్న కొందరు కార్యకర్తలు గమనించి హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గుండెపోటు కారణమై ఉండవచ్చని వైద్యులు తెలిపారు.



భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల

50 వేల మెజార్టీతో గెలుస్తారు

- కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యం వస్తుంది..ఏమరపాటు వద్దు
- యాదాద్రి ఈ జిల్లాకే ఒక బంగారు తునక
- భువనగిరికి ఐటీ హబ్ ఇండస్ట్రియల్ పార్క్
- కులం మతం ఉండదు పేదలందరికీ సంక్షేమం. బస్వాపురం నరసింహా ప్రాజెక్ట్ ప్రారంభించుకుందాం
- మూడు గంటల విద్యుతా.. 24 గంటల విద్యుతా
- రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు



నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రానున్న ఎన్నికలలో 50వేల మెజార్టీతో గెలుస్తారని స్పష్టమైన సర్వేలు తెలిపాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలిపారు. ప్రజలు అతనిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విచ్చేసి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే వరుస విజయాలతో అద్భుతంగా ముందుకు పోతున్నారని తెలిపారు. కరువు ప్రాంతమైన భువనగిరి లో రెండు మూడు చిన్న కాలువలు పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు. వాటిని పూర్తి చేయిస్తామన్నారు. ప్రజల పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతోనే భగవంతుని కృపతో యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడ్డదని తెలిపారు. జిల్లాలో అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసుకున్న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని నేను ప్రారంభించాను అని తెలిపారు. బస్వాపురం నృసింహ ప్రాజెక్టు 98% పూర్తయిందని ఆ పనులు పూర్తిచేసుకుని తన ఆధ్వర్యంలోనే ప్రారంభించుకుందాం అన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో పురుడుపోసుకున్న అరాచక శక్తులను వారు పెంచి పోషించారన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత వారిని కుకిటివేలతో పెకిలించి పారేసిందన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలు శాంతియుత జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల అప్పుడు ఆగమాగం కావద్దని ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. వాస్తవాన్ని గుర్తించి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. అబద్దాల వ్యక్తుల మాటలు వింటే జీవితాలే తలకిందులు అవుతాయన్నారు. రైతుల భూముల మీద రైతులకే హక్కులు కలిగించే విధంగా



ధరణి వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. వీఆర్వో, గిర్దావర్, తహసిల్దార్ పేరిట తమ భూముల రిజిస్ట్రేషన్ నమోదు కోసం రైతుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ ఇబ్బందులను తొలగించడంతోపాటు ఒకరి భూములు మీద మరొకరు అజమాయిషి ఉండకూడదని ధరణి పోర్టర్ తీసుకొచ్చామన్నారు. ఆ వ్యవస్థను రద్దుచేసి ముఖ్యమంత్రి కి కూడ అధికారాలు లేకుండా రైతుల బొటనవేలు వేలిముద్ర పెడితే తప్ప భూములు మరొకరి పేరు కాకుండా ధరణి వచ్చిందన్నారు .వందల కోట్లు విలువచేసే బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ లాంటి ఖరీదైన భవనాలలో అద్దె ఉంటున్న వారికి కబ్జాకాల ము ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు . రైతులు అలుకక దొరికారా అందుగురించే కబ్జాకాలం పెట్టారా అని ప్రశ్నించారు .ఎంతో కష్టపడి రైతులు వ్యవసాయ భూమిని సమకూర్చుకుంటే ఆ భూమిలో కబ్జాకాలం పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు ఏమరపాటు పడవద్దని కాంగ్రెస్తో పెద్ద ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. నేడు రైతు బిడ్డను, రాష్ట్ర ముఖ్యమంత్రిని అయినంత మాత్రాన వ్యవసాయం చేయకుండా ఉండలేదన్నారు. మూడు సంవత్సరాలు ఎందరినో ఒప్పించి అధునాతనమైన సాంకేతిక నిపుణతో 15 నిమిషాలలో రైతులు తమ భూములను రిజిస్టర్ చేసుకునే విధంగా ఏర్పాటు చేశామన్నారు. సాగు, తాగు, విద్యుత్తు పారిశ్రామిక రంగాలలో ఎంతో అభివృద్ధి చెందామన్నారు. ఈ దేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణనేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే మూడు గంటల విద్యుత్తు మాత్రమే వస్తుందన్నారు. ధరణి పోర్టు పోయి వీఆర్వో, గిరిధర్ తహసిల్దార్ ,వకిల్ ల చుట్టూ తమ భూముల కోసం తిరగవలసి వస్తుందని హెచ్చరించారు. అన్నదాతలు సంతోషంగా వ్యవసాయము చేసుకుంటున్నారు..కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తామంటున్నారు. ధరణి పోతే మళ్ళీ అన్నదాతలు కొట్లాటలు వస్తాయి.అవినీతి వస్తది. పైరవి కారుల కాంగ్రెస్ పార్టీని రానివ్వొద్దు. ఐటీ మంత్రి కేటీఆర్ ను భువనగిరికి ఐటీ హబ్ ఏర్పాటు చేయాలని తను సూచించగా సమ్మతించారన్నారు. హైదరాబాద్ అతి సమీపంలో ఉన్న భువనగిరికి స్పెషల్ ఐటీ పార్కు, ఇండస్ట్రియల్ పార్కు తెచ్చే బాధ్యత తనదేనని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలో కులము, మతం, ప్రాంతమని ఉండదని అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. మహిళలకు 93 లక్షల మంది తెల్ల కార్డు దారులకు కేసీఆర్ బీమా పథకం అందుతుందన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తామన్నారు. యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి యాదాద్రి నూతన కట్టడాలతో అత్యద్భుతంగా నిర్మించుకున్నామని అది రాష్ట్రానికే బంగారు తునక అన్నారు. భూముల ధరలు పెరిగి రైతులు ప్రజలు సంతోషపడుతున్నారని తెలిపారు. పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కారు గుర్తుకే ఓటు వేయాలని జై తెలంగాణ అంటూ సభికులతో నినాదాలు చేయించారు. జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నీ పోరాడి సాధించిన కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్ నీటిపారుదల సౌకర్యాలు కల్పించాలన్నారు. వేలాది ఎకరాలు సస్యశ్యామలమై దేశంలోనే వ్యవసాయ ధాన్యం ఉత్పత్తిలో ప్రథమ స్థానానికి చేరుకుందన్నారు. కళాకారుల ధూమ్ దాం .ప్రజలను ఆకట్టుకుంది. మధుప్రియ పాటలు సభికులను ఉత్తేజపరిచాయి. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సునీత మాజీ



స్పీకర్ మధుసూదనాచారి మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి పొన్నాల లక్ష్మయ్య ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, గొంగిడి మహేందర్ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, బూడిద భిక్షమయ్యగౌడ్, పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంథాలయ సంస్థల జిల్లా అధ్యక్షులు జడల అమరేందర్ గౌడ్ పాల్గొన్నారు.

మనందరం సీఎం కేసీఆర్‌తో కలిసి నడుద్దాం

రూ.600కోట్లతో అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే పైళ్ల



భువనగిరిరూరల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ సహకారంతో భువనగిరి నియోజకవర్గంలో రూ".600 కోట్లతో అభివృద్ధి చేశానని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేసుకోవడానికి మనందరం సీఎం కేసీఆర్ తో కలిసి నడువడంతో పాటు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ప్రజలందరీ ఆశీస్సులతో తనను మరోసారి అసెంబ్లీకి పంపించాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు బహిరంగ సభ వేదిక నుంచి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్డును అభివృద్ధి చేసుకోవడంతో పాటు భువనగిరి పెద్ద చెరువు, బీబీనగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేయడం జరిగిందన్నారు. భువనగిరి పట్టణంలో గత సంవత్సరం నుండి కిసాన్ నగర్ అర్బన్ కాలనీ రోడ్లు అభివృద్ధి చేసుకున్నామని వివరించారు. గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఎలా ఉన్నదో మనందరికీ తెలుసని నేడు ఏవిధంగా అభివృద్ధి చేశామో మన కండ్లకు కనిపిస్తుందని వివరించారు. భువనగిరి జిల్లా కేంద్రానికి అతి తొందర్లో డిగ్రీ కళాశాల, ఐటి హబ్ ఏర్పాటు చేయాలని, భువనగిరి వరకు మెట్రో రైలు పొడిగించాలని, నరసింహా రిజర్వాయర్ నిర్మాణ క్రమంలో భూమి కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేయాలని భువనగిరి పోచంపల్లి కేంద్రాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఈసందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌పే కోరారు.

ప్రగతి పథంలో

తుంగతుర్తి నియోజకవర్గం

- నాడు కరువు కాటకాలు
- నేడు అభివృద్ధి పరుగులు
- స్వరాష్ట్రంలో మారిన రూపురేఖలు
- తుంగతుర్తిలో 60 ఏండ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని తొమ్మిదేండ్లలో పూర్తి చేసిన ఘనత నాదే..
- నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యం
- ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌తో నవతెలంగాణ ముఖాముఖి

తుంగతుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ 60ఏండ్లలో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని 9ఏండ్లలో చేసిన ఘనత తనదేనని, కక్షలు హత్య రాజకీయాలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత నాదేనని గెలుపు నాదే అన్న ధీమాతో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌తో ముఖాముఖి ...

నవతెలంగాణ- తుంగతుర్తి

ప్రశ్న :బీఆర్ఎస్ పార్టీలో పాత క్యాడర్ తో కొత్తగా చేరిన క్యాడర్ను ఎలా సమన్వయం చేసుకుంటారు?

బీఆర్ఎస్ పార్టీలో మొదటి నుండి ఉన్న కార్యకర్తలు, నియోజకవర్గంలోని అభివద్ధిని, పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి కొత్తగా చేరిన వారు అందరూ కూడా రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం కోసం ఎదురుచూస్తున్నారు. గ్రామ కమిటీలు, మండల కమిటీలతో సమన్వయం చేస్తూ పని చేస్తాం.

ప్రశ్న: పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన వారిని పక్కన పెడతారన్న ప్రచారం చేస్తున్నారు, దీనిపై మీ కామెంట్

అలాంటిది ఏం లేదు. పాత, కొత్త పక్కన పెట్టుడు దగ్గరికి తీసుకోవడం లాంటిది ఏమీ ఉండదు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యులతో సమానం. ఆపద అని వచ్చిన నియోజకవర్గంలోని ప్రతి ఓటర్‌కూ నాశక్తి కొద్ది చేయగలిగింది చేశాను. భవిష్యత్తులో కూడా అలానే చేస్తాను.

ప్రశ్న: ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన మందుల సామేల్ వల్ల నష్టం జరుగుతుందని భావిస్తున్నారా?

బీఆర్ఎస్ పార్టీ నుండి ఒకరు ఇద్దరు పోవడం వల్ల వచ్చే నష్టం ఏమి ఉండదు. అభివృద్ధి సంక్షేమం గురించి తెలియని వారు స్వలాభం కోసం మాత్రమే పార్టీని వీడి వెళ్లడం జరుగుతుంది. రాష్ట్రంలో ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. నాయకులతో సంబంధం లేదు. నియోజకవర్గ ప్రజలే నా బలం నా బలగం.

ప్రశ్న: డిబెట్‌లో ప్రతిపక్షాలపై మంత్రుల కంటే ఎక్కువగా వాదించడం జరుగుతుంది ఎందుకు?

అది నా బాధ్యత.ఎలాంటి రాజకీయ మూలాలు లేని నన్ను రెండుసార్లు ఎమ్మెల్యేగా చేసి అవకాశం కల్పించిన పార్టీకి,నారాజకీయ గురువు, నా దైవం కేసీఆర్ పై ప్రతిపక్షాల ఆరోపణలను ఖండించడం నా బాధ్యత. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న ప్రతి అభివృద్ధిని అడ్డుకోవడం ప్రతిపక్షాలు చేసే పని, అలాంటి వారిపై ఎదురు దాడి చేయడంలో తప్పు ఏముంది.

ప్రశ్న: కిషోర్ కుమార్ ను గెలిపిస్తే రౌడీయిజం పెరుగుతుందని ప్రచారం జరుగుతుంది దీనిపై మీ కామెంట్

రౌడీయిజం ఎప్పుడు పెరిగిందో ప్రజలకు తెలుసు.రౌడీలను, రౌడీయిజాన్ని కంట్రోల్ చేసింది నేను. లా అండ్ ఆర్డర్‌ను కాపాడింది నేను. కక్షలతో హత్య రాజకీయాలతో కుటుంబాలకు దూరంగా కోర్టుల చుట్టూ తిరిగే నియోజకవర్గ ప్రజలను, కాళేశ్వరం జలాలతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసి ప్రశాంత వాతావరణం కల్పించింది నేను. నియోజకవర్గంలో కనీసం తాగునీరు లేని వాతావరణాన్ని నేడు ఎక్కడ చూసినా మిషన్ భగీరథ మిషన్ కాకతీయతో రెండు పంటలకు నీళు కల్పిస్తూ రైతుల ముఖాల్లో వెలుగులు నింపిన చరిత్ర నాది.

ప్రశ్న: నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటి?

తుంగతుర్తి నియోజకవర్గం నీటి వనరులు లేని, పట్టణాలకు దూరంగా, మారుమూల ప్రాంతంలో జాతీయ రహదారులకు దూరంగా ఉన్న ప్రాంతం. ఇలాంటి కరువు ప్రాంతానికి గత పాలకులు కనీస సదుపాయాలు కల్పించకపోగా,మరింత వెనుకబాటుకు గురి చేశారు. దశాబ్దాల తరబడి ఇక్కడ ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ఎవరో ఒకరు గెలుస్తూనే ఉన్నారు,కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదు.పైగా ఇక్కడ జరిగిన రక్తపాతం రాష్ట్రంలోనే మరెక్కడా జరిగి ఉండకపోవచ్చు.ఏ గ్రామానికి వెళ్లిన ఊరుకు ముందు రోడ్డుకు ఇరువైపులా ఆయా రాజకీయ పార్టీల హత్యాకాండలకు ఆనవాళ్లుగా స్మారక స్తూపాలు దర్శనమిస్తుంటాయి.కానీ నేడు పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో 6000 కోట్లతో నియోజకవర్గాన్ని



ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరిగింది. ముఖ్యమంత్రి కేసీఆర్ తో కొట్లాడి తిరుమలగిరి మండలాన్ని దళిత బందు పైలెట్ ప్రాజెక్టుగా చేయడం జరిగింది,దీని ద్వారా మండలంలోని ప్రతి దళిత కుటుంబానికి లబ్ధి చేకూరింది.దళిత బంధు గహలక్ష్మి బీసి బంధు రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి ఒంటరి మహిళ కెసిఆర్ కిట్టు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అందుతున్నాయి. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో క్రీడా మైదానాలు పల్లె ప్రకృతి వనాలు వైకుంఠధామాలు,సెగ్రిగేషన్ షెడ్లు ఎక్కడ చూసినా సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్స్, ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నో దశాబ్దాల కలగా ఉన్నా వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం 45 కోట్లతో ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది. ప్రతి గ్రామానికీ ప్రత్యేక పల్లె దవఖానాలు ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలోని రెండు మేజర్ గ్రామపంచాయతీలను తిరుమలగిరి మోత్కూర్లను మున్సిపాలిటీలుగా మార్చడం జరిగింది.

ప్రశ్న: నియోజకవర్గంలో అభివృద్ధి ఏం జరగలేదు,ఆరు గ్యారెంటీ పథకాలతో గెలుపు మాదే అంటున్న కాంగ్రెస్ పార్టీ దీనిపై మీ కామెంట్?

కాంగ్రెస్ పార్టీకే గ్యారెంటీ లేదు.వారి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. నాకు ప్రత్యర్థి లేడు. నేటికీ ఆ పార్టీ అభ్యర్థులను నిర్ణయించలేని స్థితిలో ఉందని. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సామాజిక వర్గాల వారికి ,అన్ని కులాలు, మతాల వారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, అందుకే ప్రజలు రెండుసార్లు అధికారం ఇచ్చారని మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.2014కు ముందు నేడు తుంగతుర్తి పరిస్థితి ఏంటో నియోజకవర్గ ప్రజలకు తెలుసని, మూడోసారి తుంగతుర్తిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం.

ప్రశ్న: నియోజకవర్గ ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?

నియోజకవర్గంలో 60ఏండ్లలో చేయని అభివృద్ధిని 9 సంవత్సరాలలో చేసిన ఘనత నాది బీఆర్ఎస్ పార్టీది. తుంగతుర్తి నియోజకవర్గం ఇలాగే అభివృద్ధి పథంలో కొనసాగాలన్న ,ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు కుల మతాలకు, పార్టీలకతీతంగా అందాలన్నా, నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరడం అవసరమని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నదని దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నాయని తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికి దిక్సూచిగా నిలిచింది. నీళ్లయినా, కరెంట్ అయినా, సంక్షేమ పథకాలైన, వ్యవసాయ అభివృద్ధి అయినా, పారిశ్రామిక ప్రగతి అయినా కేసీఆర్ వల్లనే సాధ్యమనేది ప్రజలకు తెలుసు. తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష .

సీఎం సభ హైలెట్స్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

సీఎం కేసీఆర్ జనం సభ నుంచి బయలుదేరి ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని రెండు రౌండ్లు హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేశారు. సూర్య వంశీ స్పిన్నింగ్ మిల్లు వద్ద ఏర్పాటు చేసిన హెలి ఫ్యాడ్ లో సీఎం హెలికాప్టర్ ల్యాండ్ అయింది. అనంతరం సీఎం కేసీఆర్ ప్రచారాలతో బస్సులో బయలుదేరి జూనియర్ కళాశాల ప్రజా ఆశీర్వాద సభ స్థాయికి చేరుకున్నారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ స్థలం జూనియర్ కళాశాలకు 5:25 నిమిషాలకు భువనగిరి సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక హెలికాప్టర్లో మాజీ స్పీకర్ మధుసూదనా చారి, దేశపతి శ్రీనివాస్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తో కలిసి భువనగిరిలో సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ముందుగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాగానే భువనగిరి ఎమ్మెల్యే మాట్లాడగానే వెంటనే సీఎం కేసీఆర్ మాట్లాడి వెనుతిరిగారు. హెలిక్యాప్టర్‌లో ఎర్రబెల్లి ఫామ్ హౌస్‌కు బయలుదేరి వెళ్లారు..

450 మందితో పోలీస్ బందోబస్తు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు రాచకొండ కమిషనరేట్ సి పి డి ఎస్ చౌహన్ నేతృత్వంలో సుమారు 450 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా నలుగురు డిసిపిలు , ఏసీపి స్థాయి అధికారులు పదిమంది, 15 మంది సిఐలు తోపాటుగా ఇంటలిజెన్స్, ట్రాఫిక్, ఎస్‌ఓటి, సిసిఎస్, సైబర్ క్రైమ్, పోలీస్ బలగాలు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. మధ్యాహ్నం ఏరియా ఆసుపత్రి వద్ద ఇటికలోడితో వెళుతున్న లారీ సడన్గా ఆగిపోవడంతో ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి , క్రేన్ సహాయంతో నల్గొండ రోడ్డు చౌరస్తాలోకి తరలించి అక్కడ ఇటికి కాల్ చేయించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఉదయం 11 గంటల నుంచి పట్టణంలో పోలీసులు సీఎం బందోబస్తు నేపథ్యంలో ట్రయల్ రన్స్ నిర్వహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి

నవతెలంగాణ-చింతపల్లి

ఉండలి అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పాల్గొని ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట యజ్ఞంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని యజ్ఞం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, కేతావత్ బిల్య నాయక్, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు నట్వ గిరిధర్, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,బిఆర్ఎస్ నాయకులు ,దెంది వెంకట్ రెడ్డి, నక్కనమోని పరమేష్,ఆలంపల్లి వెంకటయ్య,ఈరటి మల్లేష్, కుంభం శ్రీశైలం గౌడ్, కొండూరు శ్రీనివాస్,సిమర్ల శ్రీను యాదవ్, ఆకుతోట నర్సింహ్మా, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



రాష్ట్రంలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ మాజీ అధ్యక్షులు, నల్లగొండ ఎంపీ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానికంగా హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మరో ముగ్గురు కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మెడలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.అనేక దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కలను నిజం చేసిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు తెలంగాణ ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. పార్టీలో చేరిన వారిలో కౌన్సిలర్ లుఅమరబోయిన సతీష్, గాయత్రి భాస్కర్, గుంజభవాని విజయ్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్,కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ కస్తాల శ్రావణ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వేముల వరలక్ష్మి నాగరాజు, సరిత వీరారెడ్డి, రాజానాయక్ కారింగుల విజయ వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొన్నారు.



పరిమళ మృతి బాధాకరం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల నాయకులు ఎర్ర జగన్ సతీమణి పరిమళ సోమవారం అకస్మాత్తుగా మరణించడం చాలా బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక

అధ్యక్షుడుగా వదూద్ కార్యదర్శిగా బిక్షం



నవతెలంగాణ-మిర్యాలగూడ

డివైఎఫ్ఐ మిర్యాలగూడ పట్టణ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ఎండి వదూద్ ప్రధాన కార్యదర్శిగా పల్ల బిక్షం లను ఎన్నుకున్నారు. వీరితో పాటు మరో 19 మందిని కార్యవర్గంలోకి తీసుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నిరుద్యోగులను యువకులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. గతంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయలేదని మళ్లీ అధికారి కోసం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసినందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.. వీరి ఎన్నిక పట్ల పలువురు డివైఎఫ్ఐ నాయకులు యువకులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన శోభనాద్రిగూడెం సర్పంచ్ భర్త రామారావు



నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలోని శోభనాద్రిగూడెం సర్పంచ్(బీఆర్ఎస్) హైమవతి భర్త దేశినేని రామారావు (చిన్నయ్య), బండి నాగేశ్వరరావు, ఆకారపు బ్రహ్మయ్య ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మానిపేస్టోని చూసి బీఆర్ఎస్ పార్టీ మానిపేస్టోని కాపీ కొట్టిందన్నారు.కాంగ్రెస్‌కు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీకి స్వస్తి చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, హుస్సేన్, సామ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో...
మార్క్సిస్టు నేతలే ఆదర్శం

సాయుధపోరాట స్ఫూర్తిని కొనసాగిస్తున్న నేటితరం నాయకులు



కమ్యూనిస్టులకు పదవులు ముఖ్యం కాదు...ప్రజా సమస్యలే ముఖ్యం. ప్రజలు అవకాశమిస్తే చట్టసభల్లో అణగారిన వర్గాల పక్షాన తమ గళం వినిపిస్తామంటారు అదినిజం. ఉమ్మడి జిల్లాలో గెలిచిన అనేకమంది మార్క్సిస్టు నేతలు అనేక సమస్యల పరిష్కారానికి దారిచూపి ఆదర్శ నేతలుగా నిలిచారు. పదవులు ఉన్నా.. లేకపోయినా నీళ్లలో చేపల్లా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి తరపున పనిచేస్తున్నారు. కష్టజీవుల రాజ్యం వచ్చే వరకు పోరాటం ఆగదంటారు...పోరాటం సాగించిన, కొనసాగిస్తున్న నాటి,నేటి తరంనేతల ప్రస్థానంపై 'నవతెలంగాణ' ప్రత్యేక విశ్లేషణ

నవతెలంగాణ-మఠంపల్లి

ఉమ్మడి జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ అనంతరం జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాలలో కమ్యూనిస్టులు పీడీఎఫ్ తరపున పోటీ చేసి గెలిచారు.1964 కమ్యూనిస్టు చీలిన తర్వాత మార్క్సిస్టు పార్టీగా ఏర్పడి ఆధిపత్యం కొనసాగించింది. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు సైతం కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకోకుండా గెలవమనే భయంతో అనేకమార్లు పొత్తు పెట్టుకున్నారు. ఉమ్మడి కమ్యూనిస్టుగా ఉన్న రోజుల్లో పీడీఎఫ్ తరపున భీంరెడ్డి నర్సింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల కమలాదేవి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి, దొడ్డ నర్సయ్య, ధర్మభిక్షం, నర్సింహులు, జయసూర్య, మగ్దుమ్ మోహినుద్దీన్ గెలిచారు.పార్టీ చీలిక అనంతరం తుంగతుర్తి నుంచి సీపీఐ(ఎం) తరపున భీమిరెడ్డి నర్సింహారెడ్డి, సూర్యాపేట నుండి తొట్ల మల్సూర్, నకిరేకల్ నుండి నర్రా రాఘవరెడ్డి, మిర్యాలగూడ నుండి అరిబండి లక్ష్మీనారాయణలు గెలిచారు. అనంతరం భీమిరెడ్డి నర్సింహారెడ్డి మిర్యాలగూడ ఎంపీగా రెండుసార్లు గెలిచారు. జిల్లాలో ఒకేదాపాలో నకిరేకల్ నుంచి నర్రారాఘవరెడ్డి, తుంగతుర్తి నుంచి మల్లు స్వరాజ్యం, మిర్యాలగూడ నుంచి జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ నుండి నంద్యాల నర్సింహారెడ్డి గెలిచారు. నకిరేకల్ నుంచి ఆరుసార్లు గెలిచిన నర్రా రాఘవరెడ్డి అనంతరం నియోజకవర్గం బీసీకి కేటాయించడంతో అక్కడ నుండి నోముల నర్సింహయ్య రెండు సార్లు గెలుపొందారు.

జూలకంటి రంగారెడ్డి మూడు పర్యాయా లు మిర్యాలగూడ నుండి గెలుపొందారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ఎమ్మెల్సీగా ఎన్నికై ఆరేండ్లు పనిచేశారు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి ఎంపీగా ఉన్న రోజుల్లో దున్నేవానికే భూమి కావాలని అనేక గ్రామాల్లో స్వయంగా నాగలిపట్టి పోరాటం చేసిన నాయకుడు. పార్టీ నేతలు చట్టసభలో ఉన్న రోజుల్లో ఫ్లోరైడ్ సమస్యపై, జిల్లాలో ఉన్న సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టుల ప్రాధాన్యత క్రమంలో నిర్మించాలని అనేక పోరాటాలు చేసి అనేక ప్రాజెక్టులు సాధించిన ఘనత పార్టీకి ఉంది.పోరాటాలు ఎంచుకొని నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి ప్రజాక్షేత్రంలో నిలిచారు. నేటికీ జూలకంటి రంగారెడ్డి ప్రతి ఎన్నికల్లోనూ పోటీ చేస్తూ గెలిచినా,ఓడినా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తూ ముందుకుసాగుతున్నారు. రాబోయే ఎన్నికల్లో మిర్యాలగూడ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారు.

ప్రజల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం



నవతెలంగాణ-వేములపల్లి

ప్రజల సంక్షేమమే కెసిఆర్ లక్ష్యం అని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. సోమవారం మండలంలోని ఆమనగల్ గ్రామంలోని శ్రీ.శ్రీ.శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని ఆమనగల్, లక్ష్మీదేవి గూడెం, రావులపెంట, సల్కనూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసానన్నారు. అందులో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామన్నారు. మిషన్ భగీరథ ,మన ఊరు మనబడి, ఆసరా పెన్షన్ ,కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకం బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ, కె.సి.ఆర్ కిట్లు, కంటి వెలుగు తదితర సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో నన్ను మీలో ఒకడిగా ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ గడ్డం స్వురధర్ రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పేరాల కృపాకర్ రావు, సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, వెంకట్ నారాయణ,పునాటి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ మేక లలిత రవి, పేరాల గుర్వరావు, వల్లంపట్ల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు పేరాల రమేశ్, కోలపాపయ్య, బరిగెల సత్యనారాయణ, ప్రసాద్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3,512.50 కోట్లతో కొండంత అభివృద్ధి

- ప్రజలే నా బలం, బలగం
- సంక్షేమ పథకాలే ప్రచారస్త్రాలు
- నవతెలంగాణ తో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



నవతెలంగాణ-దేవరకొండ

ప్రజలే నా బలం- బలగం గా భావించి నిత్యం ప్రజల మధ్య ఉండి దశాబ్దాల నుంచి వెనుక బాటుకు గురైన దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నాను. ఇప్పటివరకు రూ.3,512.50 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. వెనక్కి నెట్టి వేయబడిన దేవరకొండ నియోజకవర్గంలో సాగునీటి వసతి కల్పించేందుకు పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టులో అంతర్భాగమైన డిండి ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం రూ. 6,200 కోట్లు మంజూరు చేయగా, రూ. 2,800 కోట్లు ఖర్చు చేసి నియోజకవర్గంలో రెండు రిజర్వాయర్లు నిర్మిస్తున్నాం .90 శాతం పనులు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోని అత్యధిక రిజర్వాయర్లు కలిగిన నియోజకవర్గంగా దేవరకొండ గుర్తింపు పొందనుంది.సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందించడంలో అగ్రభాగాంగా నిలిచాం. నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న గిరిజన కుటుంబాలలో శిశు విక్రయాల నిర్మూలన కోసం 9 గురుకుల పాఠశాలలు, గిరిజన మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశాం. అన్ని ఆవాసాలను కలుపుతూ రోడ్డు సౌకర్యం ,శుద్ధి చేసిన తాగునీరు సౌకర్యం కల్పించినట్లు ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరో మారు అవకాశం కల్పించిన నేపథ్యంలో నవతెలంగాణతో మాట్లాడారు.

దేవరకొండ నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా ఉంది?

ఎత్తైన గుట్టల ప్రాంతాలలో నివసిస్తున్న రైతుల పొలాలలో నీళ్ల పారించేందుకు రూ.580 కోట్లతో 5 లిఫ్టులు ఏర్పాటు చేస్తున్నాం. 2 వేల కోట్ల రూపాయలతో ఆవాసాలకు రోడ్లు వేసి రవాణా సౌకర్యం మెరుగు పరుచుకున్నాం. రూ.82, 27 కోట్లతో మిషన్ కాకతీయ పనులలో చెరువులను పునరుద్ధరణ చేపట్టాం. మిషన్ భగీరథ ద్వారా నియోజకవర్గంలో దాదాపు రూ. 500 కోట్లతో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు సరఫరా అందిస్తున్నాం .స్థానిక నీటి వనరుల పెంపు కోసం రూ 18.96 కోట్లతో 5 చెక్ డ్యాముల నిర్మాణం చేపట్టాం.

విద్యారంగంలో.. నియోజకవర్గంలో పిల్లల చదువు కోసం 9 గురుకుల పాఠశాలలు, గిరిజన మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసాం. రెండు గిరిజన బాలికల, రెండు బాలుర ,ఎస్సీ బాలుర ఒకటి ,బాలికల ఒకటి ,రెండు బీసీ ,ఒకటి మైనార్టీ గురుకుల పాఠశాల తో పాటు మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేశాం. రూ. 8.40 కోట్లతో పాఠశాలలో పునరుద్ధరణ పనులు, అదనపు తరగతి గదులు నిర్మాణాలు చేపట్టా, అన్ని మండల కేంద్రాలలో కస్తూర్బా పాఠశాలల కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టాం.

వైద్యరంగంలో..నియోజకవర్గంలో 10.5 కోట్లతో అదనపు భవనాల నిర్మాణం చేపట్టారు. దేవరకొండ ఏరియా ఆసుపత్రిలో 100 పడకలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ,పట్టణ ప్రజలకు తక్షణ వైద్య సేవల కోసం 11 పల్లె దవఖానలు ,2 బస్తీ దవఖానాలు ఏర్పాటు చేసాం.

విద్యుత్తు రంగంలో..నియోజకవర్గంలో 362 కోట్లా 92 లక్షల రూపాయల వ్యయంతో విద్యుత్తు సరఫరా అభివృద్ధి 12,985 పనులు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలో లో వోల్టేజ్ లేని ప్రాంతాలుగా అభివృద్ధి చేశాం.

మున్సిపాలిటీలో..దేవరకొండ మున్సిపాలిటీలలో 150 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేసాం .50 కోట్లతో అండర్ డ్రైనేజీ పనులు ,10 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ పనులు, 30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం, పట్టణ ప్రగతి పథకం కింద రూ. 66.35 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. కిల్లా గుట్ట వద్ద5 లక్షలతో పార్కు పనులు జరుగుతున్నాయి.

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో..పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 349 కోట్ల 80 లక్షల రూపాయలు ,రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 407 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు, గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, లింకు రోడ్లు, నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు .ట్రైబల్ వెల్ఫేర్ నిధులనుండి మంజూరైన 10 కోట్ల 64 లక్షలతో గిరిజన ఆవాసాలలో బీటీ రోడ్ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి.

రైతు బంధు ,రైతు బీమా పథకం... రైతు బంధు పథకం ద్వారా దేవరకొండ నియోజకవర్గంలో 1,244 కోట్ల 77 లక్షల 77 వేల రూపాయల ను 1,23,923 మంది రైతులకు అందజేశాం. రైతు బీమా ప్రీమియం1, 710 మంది రైతులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా71,884 మంది రైతులకు 406 కోట్ల 57 లక్షల 33 వేల రూపాయలు అందించారు.

కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం...కల్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం ద్వారా 17, 813 మందికి 161 కోట్లా 81 లక్షలా 38వేల రూపాయలు అందించాం .ప్రతి పేదింటి మహాలక్ష్మికి ప్రభుత్వ కానుకగా లక్ష 16 రూపాయలు అందిస్తున్నాం.

ముఖ్యమంత్రి సహాయ నిధి...సీఎం సహాయనిధి రూ. 6,76 కోట్ల తో 2,1 66 మందికి వైద్య సేవల కోసం ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

గొర్రెల పెంపకం యూనిట్లు...దేవరకొండ నియోజకవర్గం లో యాదవుల సంక్షేమానికి గొర్రెల పెంపకం ద్వారా ఇప్పటివరకు 57 కోట్లా 32 లక్షల 25వేల రూపాయలతో 688 గొర్రెల యూనిట్లను పంపిణీ చేశాం.

గృహలక్ష్మి పథకం : గృహలక్ష్మి పథకంలో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. నియోజకవర్గంలో 3 వేలా మందికి 141 కోట్ల రూపాయలను పంపిణీ చేయనున్నారు .మొదటి విడత లో లక్ష రూపాయలు పంపిణీ చేశాం. 900 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశాం.

బీసీ సంక్షేమం : ప్రతి కుల వృత్తిదారునికి లక్ష రూపాయల సబ్సిడీ అందిస్తున్నాం. 661 మందికి 161 కోట్ల రూపాయల పంపిణీ చేశాం .నాయి బ్రాహ్మణులకు, రజకులకు, ఉచిత విద్యుత్తు , రజకులకు ఇస్త్రీ పెట్టెలు ఉచితంగా అందించడం జరిగింది .1690 మందికి గిరిజనులకు 26 కోట్లా 54 లక్షలు, ఎస్సీలకు 10 80 మందికి 10 కోట్లా 88 లక్షలు ,225 మంది మైనార్టీలకు 2 కోట్లా 79 లక్షలు, దళిత బంధు ద్వారా 100 మందికి 10 లక్షలు చొప్పున 10 కోట్లు పంపిణీ చేస్తున్నాం.

గత ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు అయ్యాయా?

2018 ఎన్నికలలో ఇచ్చిన హామీలను 90 శాతం పూర్తి చేసాం. ప్రధానంగా ప్రాజెక్టుల నిర్మాణం పనులు చివరి దశలో ఉన్నాయి .త్వరలో పూర్తిచేసి సాగునీరు అందిస్తాం .ఇప్పటికే నక్కలగంటి ప్రాజెక్టు పనులు 95 శాతం పూర్తి అయ్యాయి.శ్రీశైలం సొరంగ మార్గం పనులు సాంకేతిక కారణాలతో నెమ్మదిగా కొనసాగడం వల్ల ఆలస్యం అవుతుంది .పనులను త్వరగా పూర్తిచేసి సాగునీరు అందించేందుకు కృషి చేస్తా.

రాబోయే ఎన్నికలలో మీ ప్రచార అస్త్రాలు?

సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం, నియోజకవర్గం లోని అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి .సాగునీరు అందించేందుకు మరో 5 ఎత్తిపోతల పనులు చేపడుతున్నాం. కొత్తగా గుడిపల్లి మండలం ఏర్పాటు చేశాం. అక్కడ నూతన భవనాలు ఏర్పాటు చేస్తాం. మండలాల నుంచి గ్రామాలకు రహదారులు మెరుగుపరిచేందుకు నిధులు తీసుకొస్తాం. రైతులకు రూ .లక్ష రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా వంటి పథకాలతో పాటు సీఎం కేసీఆర్ ప్రకటించిన నూతన మేనిఫెస్టోతో ప్రచారంలోకి వెళ్ళనున్నాం.



గాదరి కిశోర్ గెలుపుతో తుంగతుర్తి అభివృద్ధి సాధ్యం

- ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి అభివృద్ధి పథంలో నడవాలంటే మరో మారు గాదరి కిశోర్‌కుమార్ గెలిపించి అభివృద్ధి పథంలో నడవాలని అందుకు మరో ప్రజలు మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు.అంతకుముందు వారు బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సీఎం శ్రీ కేసీఆర్ తుంగతుర్తి నియోజకవర్గ అభ్యర్థిగా ఎమ్మెల్యే .గాదరి కిశోర్‌కుమార్ అందించిన బీ ఫామ్‌ను మంత్రి, ఎంపీ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహాస్వామి ఆలయాన్ని సందర్శించుకుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్,ఆలయ చైర్మెన్లు వారికి ఘనస్వాగతం పలికారు.ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం సమర శంఖం ఊది ఎన్నికల ప్రచారరథాన్ని ప్రారంభించారు.కూడలి వరకు ప్రత్యేక ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2004లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని కేసులు పాలై కేసీఆర్ వెంట నడిచామన్నారు.ప్రజల ఆదరణతో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. ఎస్సారెస్పీ కాలనీ మంత్రి జగదీశ్‌రెడ్డి తాను కలిసి పరిశీలించి ముఖ్యమంత్రి ద్వారా నీళు వచ్చేలా కృషి చేశామన్నారు.గ్రామాల్లో నిధులు మంజూరు చేయించి అన్ని రకాల రోడ్లను పాఠశాలను అభివృద్ధి చేశామన్నారు. మంత్రి మాట్లాడుతూ రైతులు బీడు భూములుగా ఉన్న తుంగతుర్తిని నిరంతనుంచి సస్యశ్యామలం చేశామన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా కొట్లాటలకు పరిమితమైన తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. మళ్లీ గెలిపించి గాదరి కిశోర్‌కుమార్‌తో అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేశ్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుండి ధాన్యం
కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- వానాకాలం 2023-24 వరి ధాన్య సేకరణ
- జిల్లాలో 296 కొనుగోలు కేంద్రాలు
- జిల్లా డివిజన్ స్థాయి కమిటీల ఏర్పాటు
- 4.15.559.000 మేట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

వానాకాలం వరి ధాన్యం సేకరణకు ప్రణాళికాబద్ధంగా ముందస్తు ఏర్పాట్లకు సిద్ధం కావాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఓలు, ఏఈవోలు, మెప్మా పీడీ, డీఆర్‌డీఏ, సహకార శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ రెవెన్యూ ఏ.వెంకట్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వానకాలం2023-24 ధాన్యం కొనుగోళ్ల కొరకు జిల్లాలో 296 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.ఐకేపీ ద్వారా 183, పీఏసీఎస్ ద్వారా 113 ఏర్పాటు చేస్తామన్నారు.జిల్లాలో 4,15,559, మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కొరకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.రేపటినుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, అధికారులందరూ ఎన్నికల నియమ నిబంధనలను పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ,ప్రారంభోత్సవ బ్యానర్లపై ఎలాంటి ఫొటోలు పెట్టకూడదని సూచించారు. పౌరసరఫరాల శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, రవాణా ,గ్రామీణ అభివృద్ధి, తూనికల కొలతలు, వ్యవసాయ శాఖ అధికారులతో వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లపై చర్చించారు. ధాన్యం కొనుగోల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు.మండలాలలో నోడల్ అధికారిగా తాసిల్దార్ వ్యవహరిస్తారని తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి జిల్లా, డివిజన్, క్లస్టర్ ,మండల గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా, ఎక్కడ సమస్యలు తలెత్తకుండా చూడాలని, కమిటీలు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు కొరకు మొత్తం1,03,88,975. గన్నేరు అవసరం కాగా 61 లక్షల గన్ని లు సిద్ధంగా ఉన్నాయని ఇంకా 42 లక్షల గన్ని బ్యాగులు రావాల్సి ఉందని డీఎం మార్కెటింగ్ రాంపతి కలెక్టర్‌కు వివరించారు. రైతులు కల్లాల వద్ద ధాన్యం ఆరబెట్టి నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు రైతు వేదికలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అన్ని శాఖలు తమ తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని దిగుమతి చేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా ప్రణాళికా రూపొందించుకొని వసతులు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు ఒకేసారి రైతులు రాకుండా ఏఈఓలు రైతులకు టోకెన్లు ఇవ్వాలన్నారు. రైతులందరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండేలా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వెయ్యి మందికి పైగా రైతులు పామ్ ఆయిల్ పంటను వేసే విధంగా అవగాహన కల్పించినందుకు ఉద్యానవన, వ్యవసాయ అధికారులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఆర్డీవోలు వీర బ్రహ్మాచారి, జగదీశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి రామారావునాయక్,డీఎస్ఓ మోహన్‌బాబు, రవాణా శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, జిల్లా తూనికలు, కొలతల అధికారి కె.వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

- భూపాల్ రెడ్డి ని మరోసారి గెలిపించాలి బండ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పానగల్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డికి, స్థానిక కౌన్సిలర్ ఆలకుంట రాజేశ్వరి మోహన్ బాబు నుదుట విజయ తిలకం దిద్దగా ముఖ్య నాయకులు,బీఆర్ఎస్ పార్టీనేతలు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు. పానగల్లు లోని ఇంటింటికి కంచర్ల వెంట వందలాది మంది మహిళలు నడిచారు. డప్పుల మోతలతో కోలాటాల విన్యాసాలతో వందలాది మంది కార్యకర్తలతో పానగల్లు హోరెత్తింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ బిఆరెస్ పార్టీ అభ్యర్థిగా కంచర్ల భూపాల్ రెడ్డి ని రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి కావాలన్నా, మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నల్లగొండకు తేవాలన్నా కేసీఆర్ తోనే సాధ్యమవుతుందనిపేర్కొన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి భూపాల్ రెడ్డి ని గెలిపించాలని, నల్లగొండ అభివృద్ధిని కొనసాగించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పట్టణ అభివృద్ధి1350 కోట్లతో శరవేగంగా పనులు జరుగుతున్నాయని మరో రెండు సంవత్సరాలలో ఆ పనులన్నీ పూర్తి అవుతాయని అన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి, మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్ యాదవ్, రాష్ట్ర కల్లు గీతా కార్మిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ కటికం సత్తయ్య గౌడ్, సీనియర్ నాయకులు చిట్యాల సింగిల్విండో చైర్మెన్ మల్లేష్ గౌడ్, మాలే శరణ్య రెడ్డి, సింగం రామ్మోహన్, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బ గోని రమేష్, కనగల్, ఎంపీపీ కరీం పాషా, జడ్పిటిసి చిట్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ప్రయివేటు పరం చేసే కుట్రలను ఉపసంహరించుకోండి

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామలింగయ్య

నవతెలంగాణ-చండూరు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రయివేటీకరణను ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ వరప్రసాద్‌కు వివిధ డిమాండ్లతో కూడిన మెమోరాండంను అందజేశారు. అనంతరం రామలింగయ్య మాట్లాడారు. బ్యాంకింగ్ రెగ్యులేషన్ (సవరణ) చట్టం ప్రకారం 2020లోని సెక్షన్ 12(1)ను రద్దు చేయాలని, బహుళ రాష్ట్ర సహకార సంఘాల (సవరణ)చట్టం 2023 లోని సెక్షన్ 26 తో పాటు సెక్షన్ 63ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు వెంకటేశ్వర్లు, బండమీది వెంకన్న, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య బరిగెల వెంకటేష్, దోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ నిధులతో బోరు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కేంద్రంలోని జాతర గుట్ట వద్ద 12 వ వార్డులో వాడుకోవడానికి నీళ్ల లేక గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండడంతో సర్పంచ్ నల్ల యాదయ్య చొరవతో గ్రామపంచాయతీ నిధులతో బోరు వేయించారు. సోమవారం బోర్‌కు మోటర్ బిగించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల యాదయ్య మాట్లాడుతూ 12వ వార్డులో నీటి సమస్య ఉన్న నేపథ్యంలో గ్రామపంచాయతీ నిధులతో బోరు వేసి మోటర్ బిగించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొర్రె అలివేలు నర్సింహ, కో అప్షన్ మెంబర్ ఎండీ.యాకుబ్, వార్డు మెంబర్స్ గ్యార యాదయ్య, సిలివేరు చిన్న రాములు, పూజారి ఎల్‌వీ.శర్మ భాస్కర్‌రావు, పిట్టల కృష్ణ, ఎండీ.హుసేన్ పాల్గొన్నారు.



బీఆర్‌ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

ఎంపీపీ ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

ప్రజలు కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని, బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిర పాలన, సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మెన్ యెల్గూరి వల్లపరెడ్డి అన్నారు. సోమవారం అంగడిపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వచ్చే నెల 30న జరిగే శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఆదివారం బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. ఈ సమావేశంలో అక్కంపల్లి సర్పంచ్ కల్లూరు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యర్ర యాదగిరి, ఎం.కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట నియోజకవర్గంలో టీడీపీదే గెలుపు

నవతెలంగాణ-చివ్వెంల

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట నియోజకవర్గంలో టీడీపీదే గెలుపని ఆపార్టీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి నాతాల రాంరెడ్డి అన్నారు.సోమవారం మండలపరిధిలోని గుంపుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తనను సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిన మాజీ సీఎం చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి జగదీశ్‌రెడ్డికి ఓటమి తప్పదని హెచ్చరించారు.టీడీపీ తెలంగాణలో చేసిన అభివృద్ధే తనను గెలిపిస్తుందన్నారు.చంద్రబాబు అరెస్టు ఘోరమని, జగన్ వచ్చే ఎన్నికల్లో ఓడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వెంకన్న, గాజుల వెంకన్న, శెట్టిపల్లి సైదులు, తాడోజు జనార్ధనాచారి, కారింగుల సైదమ్మ, ఎండీ. రెహమత్ బాబా, చిలకమర్రిగోవిందచారి, నాతాల వీరారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించాలి

•అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వానాకాలం 2023-24 సీజన్ కు వరి ధాన్యం కొనుగోలుకు సహకరించాలని మిల్లర్‌లను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన అధికారులు, మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 వానాకాలం దాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లకు గన్ని బ్యాగుల సరఫరా ప్రాధాన్యత క్రమంలో పంపిస్తున్నామని తెలిపారు. ధాన్యం కుప్పలు ఉన్న దగ్గర మయిచ్చారైజ్ వచ్చే వరకు ఆర పెట్టాలని రైతులకు సూచించారు. ధాన్యం కొనుగోలు సెంటర్ల వద్ద ప్యాడి క్లీనర్స్ ద్వారా తూర్పారబట్టాలని తెలిపారు. మిల్లర్ల వద్దకు ధాన్యాన్ని పంపకముందే శుద్ధి చేసి పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాన్యం కొనుగోలుకు వ్యవసాయ శాఖ ఏఈవోలు క్షేత్రస్థాయిలో సహకరించి సక్రమంగా జరిగేలా పర్యవేక్షించాలని ఆయన తెలిపారు. గని బ్యాగుల కొరకు పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ను, మాయిచ్చరైజు, వేయింగు మిషలన్ లు, టార్పాలిన్ల కోసము మార్కెటింగ్ ఏడీని సంప్రదించాలని ఆయన తెలిపారు. మిల్లర్లు ధాన్యం అన్ లోడ్ కు అవసరమైన గోదాములను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా లారీలు వచ్చినవి వచ్చిన వెంటనే హమాలీల ద్వారా దింపుకోవాలని కోరారు. గంటల తరబడి లారీలను వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం సరఫరా చేస్తున్నా లారీ కాంట్రాక్టర్లు విధిగా ధాన్యాన్ని లారీలో లోడ్ చేశాక టార్పాలైన్లను కప్పాలని సూచించారు.పెండింగ్ సీఎంఆర్ నిర్దేశిత సమయం లో డెలివరీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్ కుమార్, డిసీఓ కిరణ్ కుమార్, డిఆర్డిఓ కాలిందిని, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులు భద్రాద్రి, మహేందర్, లారీ కాంట్రాక్టర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే నిరుపేదలకు భరోసా

కుందూరు జైవీర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమానూరు

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద బతుకులకు బరోసా ఉంటుందనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నాగర్జున సాగర్ నియోజ వర్గ ఇన్‌చార్జి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ముప్పారం గ్రామంలో అలంపల్లి క్రిష్ణ అధ్వర్యంలో సుమారు వందమంది బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదేళ్ళ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ బారి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యదవెల్లి రంగశాయిరెడ్డి, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, పార్టీ మండల అద్యక్షుడు అంకతి సత్యం, మేరెడ్డి వెంకట్, రాహుల్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి యడవల్లి వల్లభ్ రెడ్డి, కంచి శ్రీనివాస్, సత్యనారాయణ, యాదగిరి తదితులు పాల్గొన్నారు.

చిన్నారులకు అండగా లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పొడిచేటి సైదులు నిరుపేదకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారం రోజుల క్రితం సైదులును గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో కోమాలోకి వెళ్ళాడు. ప్రస్తుతం నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. దీంతో చిన్నారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్, ఆసిఫ్, శ్రీను, సైదులు, ప్రసాద్, ప్రవీణ్, నరేష్, కృష్ణ ప్రసాద్, విష్ణు, విక్రమ్ పాల్గొన్నారు.



రూ.9 లక్షలు పట్టివేత

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మర్రిగూడ పోలీసులు పగడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి 8 గంటలకు సమయంలో మండలంలోని సరంపేట చెక్ పోస్ట్ వద్ద మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన బిజ్జాల శ్రీశైలం(45) ద్విచక్ర వాహనంపై రూ. 9 లక్షల నగదు తీసుకెళ్తుండగా సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కే.రంగారెడ్డి తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ రమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, శంకర్, రవి ఉన్నారు.



చెరువుగట్టులో ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి పూజ

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం షురూ..

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ఎస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య మండల పరిధిలోని చెరువుగట్టులో గల శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ప్రభుత్వం గెలవబోతుందన్నారు ప్రతిపక్షాల వి నీటి మీద బుడగలని పేర్కొన్నారు. నకిరేకల్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం కృషి చేశానని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయా సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా మేరమ్మ జాతర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ తిరుమలగిరిసాగర్ మండలంలోని జమ్మలకోట తండాలో మేరమ్మ జాతరను తండావాసులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు బిందెలతో అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భానునాయక్, పాండునాయక్, స్వామినాయక్, పుల్య నాయక్, వస్త్రం, లక్ష్మణ్, బిచ్య, బాలు, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని రేవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, కత్తి రవీందర్ రెడ్డి, రేవల్లి మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి చంద్రారెడ్డి, తుమ్మలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, మేకల కొండలు తదితరులు పాల్గొన్నారు.